జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా) సహకారంతో బహుజన రాజ్యాధికారం సాధిద్దాం

శివ భాగ్య రావు బహుజన IRS-VRS నేషనల్ కన్వీనర్

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి



సంపుటి 15 సంచిక 156 విశాఖపట్నం | బుధవారం 08 ఫిబ్రవరి 2023 | 8 పేజీలు | వెల : 5.00


# నేడు క్యాబినేట్ సమావేశం

## ప్రజలలో విశ్వసనీయత పెంచేదెలా.. ?జగన్ క్యాబినేట్ లో అంతర్మధనం





అమరావతి, : సంక్షేమం.. పెట్టుబడుల ఆకర్షణ.. పరిశ్రమలకు అనువైన వాతావరణం.. ఉపాధి కల్పన.. ఖరీఫ్ లో రైతులకు ప్రాధాన్యత అంశాలే అజెండాగా బుధవారం మంత్రివర్గ సమావేశం జరగనుంది.. రాష్ట్రంలో ప్రస్తుతం అమలు జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాల్లో మరింత జవాబుదారీ పెంచే విధంగా 'జగనన్నకు చెబుతా' కొత్త కార్యక్రమానికి రూపకల్పన జరుగుతోంది. ఈ కేబినెట్‌లో కార్యక్రమాన్ని ఆవిష్కరించేందుకు ప్రభుత్వం కసరత్తు జరుపుతోంది.. గ్రామాల్లో ప్రజల నుంచి వచ్చే మెజారిటీ వినతులను గుర్తించి ఉన్నతాధికారి నుంచి కింది స్థాయి వరకు సమస్య పరిష్కారమయ్యే దిశగా యంత్రాంగాన్ని జాగృతం చేసే విధంగా సరికొత్త నిర్ణయాలు తీసుకోనున్నారు. ఇందుకు సంబంధించి టోల్ ఫ్రీ నెంబరు కూడా సిద్ధం చేస్తున్నారు..సంక్షేమ పథకాలు అందని వారిని ఏ కారణంగా తిరస్కరించారనే విషయమై పూర్తి వివరాలను చర్చించారు. పథకాల అమలులో మరింత పారదర్శకతను అమలు చేయాల్సిందే అని సీఎం జగన్ ఈ సమావేశంలో స్పష్టం చేసినట్లు తెలిసింది. కాగా పరిశ్రమలు.. పెట్టుబడుల ఆకర్షణకు అనుసరించాల్సిన వ్యూహంతో పాటు వచ్చేనెల 3,4 తేదీల్లో విశాఖలో జరిగే గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్, 29,30 తేదీల్లో జరిగే జీ-20 సదస్సులను విజయవంతం చేసే దిశగా ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎంఓకు సైతం అందుబాటులో ఉండేలా ఆన్‌లైన్ వ్యవస్థకు రూపకల్పన జరుగుతోంది. స్పందనకు ప్రత్యామ్నాయంగా ఈ వ్యవస్థ ను మరింత సమర్ధవంతంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. బుధవారం జరిగే కేబినెట్ సమావేశపు అజెండాపై సోమవారం ముఖ్యమంత్రి ప్రభుత్వ ఉన్నతాధికారులతో ఆంతరంగికంగా ఆదేశించారు. సంక్షేమం.. అభివృద్ధి.. ఆర్థిక పరిస్థితులపై చర్చించినట్లు తెలిసింది. దీంతో పాటు శాసనసభ బడ్జెట్ సమావేశాలపై ఈ సమావేశంలో చర్చించారు. వచ్చేనెల 3,4 తేదీల్లో విశాఖ సమ్మిట్ తరువాత 5వ తేదీన ఆదివారం అయినందున 6 నుంచి అసెంబ్లి సమావేశాలు నిర్వహించే అంశం ప్రస్తావనకు వచ్చినట్లు చెబుతున్నారు. బడ్జెట్ సమావేశాలను సెలవులు పోగా కనీసం 15 రోజులు నిర్వహించాలని భావిస్తున్నారు. సుప్రీం కోర్టులో మూడు రాజధానులపై విచారణ ఈనెల 23వ తేదీకి వాయిదా వేసిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు తీర్పు పర్యవసానాలను దృష్టిలో ఉంచుకుని శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో మూడు రాజధానుల బిల్లును ప్రవేశపెట్టే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలియవచ్చింది. ప్రతిపక్ష తెలుగుదేశం, జనసేన పార్టీలు నిర్వహించే యువజన సదస్సులకు చెక్ పెట్టేందుకు ఇప్పటి వరకు ప్రభుత్వం కల్పించిన ఉద్యోగాల వివరాలతో పాటు యువజనాభివృద్ధికి సంబంధించిన కొన్ని కీలకమైన నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిసింది. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి కేటాయింపులు.. భోగాపురం విమానాశ్రయం, పోర్టుల అభివృద్ధి.. కడప ఉక్కు కర్మాగారం తదితర అంశాలను కేబినెట్‌లో చర్చించనున్నట్లు సమాచారం. ప్రభుత్వం వలంటీర్లతో సహా క్షేత్రస్థాయి పర్యవేక్షణకు గృహసారథులను నియమిస్తోంది.. వీరంతా సంక్షేమ పథకాల అమలు తీరుపై ఎప్పటికప్పుడు నివేదిక అందించటంతో పాటు ప్రతి గ్రామం నుంచి వచ్చే ఫిర్యాదుల్లో 50 వరకు ఒకే సమస్యపై వచ్చే వాటిని పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై విశ్వసనీయతను పెంచాలనేదే ప్రధాన లక్ష్యంగా కార్యాచరణ రూపొందించాలని సీఎం జగన్ ఉన్నతాధికారులను ఆదేశిస్తున్నారు. ఇంకా జగనన్న కాలనీలు, టిడ్కో ఇళ్ల పంపిణీపై కేబినెట్ భేటీలో విస్తృతంగా చర్చించాలని నిర్ణయించారు.

## మోడీ సహకారంతోనే అదానీ వ్యాపార సామ్రాజ్యం విస్తరణ రాహుల్‌గాంధీ



న్యూఢిల్లీ : పార్లమెంటు వేదికగా కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ప్రధాని మోడీపై విరుచుకుపడ్డారు. అదానీ వ్యాపార సామ్రాజ్యానికి ప్రధాని మోడీ సహకారం అందిస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల రాహుల్ గాంధీ 3,500 కి.మీ భారత్ జోడో యాత్రను పూర్తి చేసిన సంగతి తెలిసిందే. 2014 -2022 మధ్య అదానీ సంపద 8 బిలియన్ డాలర్ల నుండి 140 బిలియన్ డాలర్లకు ఎలా పెరిగిందని ప్రజలు నన్ను అడిగారని రాహుల్ అన్నారు. సౌరశక్తి, పవనశక్తి వంటి అన్ని వ్యాపారాల్లోనూ దూసుకుపోతున్నాడని .. ఇంతటి విజయాన్ని ఎలా సాధించారని అన్నారు. ప్రధాని పర్యటించిన దేశాలు అదానీకి కాంట్రాక్టులు అప్పగిస్తున్నాయని అన్నారు. ప్రధాని మోడీకి, అదానీల మధ్య సంబంధం ఇప్పటిది కాదని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ, అదానీ కలిసి ఉన్న ఫోటోను పార్లమెంటులో ప్రదర్శించారు. 2014లో బిజెపి అధికారంలోకి వచ్చాక అదానీ 600వ స్థానం నుండి రెండో ర్యాంక్‌కు చేరుకున్నారని అన్నారు. అదానీకి ఆరు పోర్టులను అప్పగించేందుకు నిబంధనలు మార్చారని అన్నారు.

## వికీపీడియాను పునరుద్ధరించండి : పాక్ ప్రధాని



న్యూఢిల్లీ : ప్రముఖ వెబ్‌సైట్ వికిపీడియాను పునరుద్ధరించాలని పాకిస్తాన్ ప్రధాని షరీఫ్ ఆదేశించారు. ఇస్లాం మతాన్ని అగౌరవపరిచేలా ఉన్న కంటెంట్‌ను తొలగించకపోవడంపై గతవారం వికీపీడియాపై పాకిస్తాన్ ప్రభుత్వం నిషేధం విధించిన సంగతి తెలిసిందే. దీంతో ఈ అంశంపై ప్రాథమిక పరిశీలన కోసం చట్టం, ఆర్థిక వ్యవహారాలు, సమాచార మంత్రులతో కూడిన ఓ కమిటీని నియమించారని ప్రధాని కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. విజ్ఞానం, సమాచార వ్యాప్తి కోసం వికీపీడియా అవసరమని ప్రధాని నియమించిన కమిటీ సూచించిందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే నిషేధాన్ని ఎత్తివేయాలని సిఫారసు చేసింది. చట్టవిరుద్ధమైన కంటెంట్‌ను క్రమ పద్ధతిలో ఎలా నియంత్రించాలో కమిటీ సూచనలు ఇచ్చిందని ఆ ప్రకటన పేర్కొంది.

## జగన్‌కు 'అప్పురత్న' ఇవ్వాలి: పవన్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న అప్పులు.. కొత్త రికార్డులు నమోదు చేసే స్థాయికి చేరుకుంటున్నాయని, భారతరత్న మాదిరిగా జగన్‌కు అప్పురత్న అవార్డు ఇవ్వాలని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఎద్దేవ చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో గడచిన 9 నెలల కాలానికి ఎపి ప్రభుత్వం చేసిన అప్పు రూ. 55,555 కోట్లకు చేరుకుంది. ఈ నేపథ్యంలో జనసేనఅధినేత పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు."అప్పులతో ఏపీ పేరు మారుమోగిస్తున్నందుకు సీఎం జగన్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు. అప్పులతో ఆంధ్రా పేరును ఇలానే కొనసాగించండి. మీ వ్యక్తిగత ఆస్తులు పెంచుకోవడం మాత్రం మరచిపోవద్దు. రాష్ట్రాభివఅద్ధి, సంపదను కుక్కలకు వదిలేయండి. భారతరత్న మాదిరిగా మీకు అప్పురత్న అవార్డు ఇవ్వాలి" అని పవన్ ఎద్దేవా చేశారు.

## పరిశ్రమలు పెట్టేవారికి చేదోడుగా నిలవాలి



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధ్యక్షతన ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. వచ్చేనెలలో జరిగే విశాఖ ఇండస్ట్రియల్ సమ్మిట్‌పై అధికారులతో సీఎం చర్చించారు. ఏపీలో పలు భారీ పరిశ్రమల ఏర్పాటు ప్రతిపాదనలకు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి ఆమోదం తెలిపింది. పరిశ్రమలు పెట్టేవారికి చేదోడుగా నిలవాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇందులో పలు విద్యుత్ ప్లాంట్లతో పాటు ఐటీ, డేటా ఆధారిత పరిశ్రమలున్నాయి. నిర్దేశించుకున్న సమయంలోగా వాటి కార్యకలాపాలు ప్రారంభం కావాలని సీఎం స్పష్టం చేశారు. రానున్న ప్రతిపరిశ్రమలో 75 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని ఈ సందర్భంగా సీఎం జగన్ అన్నారు. పరిశ్రమల రాకతో రాష్ట్రంలో ఉద్యోగావకాశాలు మెరుగుపడటంతో పాటు ప్రభుత్వానికి భారీ స్థాయిలో రాబడి కూడా పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.

## అమరావతిలోనే రాజధాని నిర్మిస్తాం: సోము వీర్రాజు



తమ పార్టీ అధికారంలోకి వస్తే అమరావతిలోనే రాజధానిని నిర్మిస్తామని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు అన్నారు. కర్నూలులో ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి ఇద్దరూ రాజధానిని నిర్మించలేదన్నారు. మూడు రాజధానులని అంటున్న సీఎం జగన్ వాటికి కనీసం రూ. 300 కూడా ఖర్చు చేయలేదని సోము వీర్రాజు విమర్శించారు. వైసీపీలోని ఎమ్మెల్యేలు.. పరిపాలకులుగా కాకుండా కేవలం ట్రేడర్స్ గా వ్యవహరిస్తున్నారని సోము వీర్రాజు విమర్శించారు. రాష్ట్రంలో కుటుంబ రాజకీయ పరిపాలన కొనసాగుతోందన్నారు. కుటుంబ పరిపాలనకు బీజేపీ దూరమని చెప్పారు. రాష్ట్రానికి ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రం గత నాలుగు సంవత్సరాలుగా 16 వేల కోట్ల రూపాయలు ఇచ్చిందని తెలిపారు. కేవలం ఎడ్యుకేషన్ లోనే 10 రత్నాలను బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. 60 సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అందిస్తోందని తెలిపారు. జగన్ కంటే మోదీ అందిస్తున్న సంక్షేమ పథకాలే రాష్ట్రంలో అధికమని చెప్పారు. 2024 అధికారం కోసం పెద్ద ఎత్తున ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. పత్తికొండ ప్రాంతంలో రాఘవేంద్ర స్వామి మఠానికి చెందిన 29 ఎకరాలను నాయకులు కబ్జా చేశారని చెప్పారు.

## డ్రాగన్ దూకుడుకు దీటుగా బదులిస్తాం : ఆర్మీ కమాండర్



న్యూఢిల్లీ : లడఖ్ సెక్టార్‌లో చైనా దుందుడుకు చర్యలకు పాల్పడితే దీటుగా స్పందించేందుకు సన్నద్ధంగా ఉన్నామని భారత సైన్యం స్పష్టం చేసింది. వాస్తవ నియంత్రణ రేఖ (ఎల్ఏసీ) వెంబడి పెట్రోలింగ్‌తో పాటు పలు చర్యలు చేపడుతున్నామని దేశ సమగ్రతను కాపాడేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొంది. ఎల్ఏసీ వద్ద యథాతథ స్థితిని మార్చేందుకు చైనా దళాల దూకుడుకు భారత సైన్యం వేగంగా, దీటుగా స్పందించి అడ్డుకట్ట వేసిందని ఆర్మీ నార్తర్న్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. ఎల్ఏసీ వద్ద చైనా ఎలాంటి దుందుడుకు చర్యలకు తెగబడినా త్రివిధ దళాల మధ్య సమన్వయంతో మన సాయుధ బలగాలు డ్రాగన్ చర్యలను దీటుగా తిప్పికొడతాయని చెప్పారు. ఎల్ఏసీపై నెలకొన్న ప్రతిష్టంభనను పరిష్కరించేందుకు దౌత్య స్థాయిలో, అధికారుల స్థాయిలో చేపట్టాల్సిన చర్యలూ కొనసాగుతున్నాయని తెలిపారు. ఎల్ఏసీలో ఎప్పటికప్పుడు ఎదురయ్యే సవాళ్లు, ముప్పును పసిగడుతూ ఎదుర్కొనేందుకు నార్తన్ కమాండ్ సంసిద్దంగా ఉందని లెఫ్టినెంట్ జనరల్ ద్వివేది తెలిపారు. జాతి ప్రజాస్వామిక పునాదులు, సంప్రదాయాలను కాపాడుతూ దేశ సార్వభౌమాధికారం, భౌగోళిక సమగ్రతను కాపాడేందుకు తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు. తాము నిరంతరం అప్రమత్తంగా ఉండటంతో పాటు అన్ని పరిణామాలను పసిగడుతూ జాతి ప్రయోజనాలు కాపాడేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని అన్నారు.


ప్రజా సమస్యలను మీడియా ద్వారా ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా ఎదగాలనుకుంటున్నారా?

అయితే రండి.

రెండు తెలుగు రాష్ట్రాల లోని 294 నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్

మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)

రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం

అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని (Master Key) సాధిద్దాం

వివరాలకు సంప్రదించండి

AP : 88869 11944

TS : 76600 27678, 88860 90484

# మాజీ ఎమ్మెల్యే రావి అరెస్ట్



గుడివాడ,ప్రజాపాలన ప్రతినిధి : నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధిస్తానని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు చెప్పారు. మంగళవారం గుడివాడ కోర్టు నుండి బెయిల్ పై విడుదలైన అనంతరం మాజీ మంత్రులు దేవినేని ఉమా, కొల్లు రవీంద్ర పామర్రు టీడీపీ ఇన్చార్జి వర్ల కుమార్ రాజాతో కలిసి రావి త న్వగృహంలో మీడియాతో మాట్లాడారు. గుడివాడ పట్టణం లోని నాగవరప్పాడు కాల్వగట్టుపై ఇళ్ళు కూల్చివేస్తున్నారని తెలిసి పార్టీ శ్రేణులతో కలిసి అక్కడకు వెళ్ళానన్నారు. ఉన్నట్టుండి ఇళ్ళను కూల్చివేస్తే మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు ఇబ్బందులు పడతారంటూ అధికారులను బతిమలాడానన్నారు. కనీసం మూడు వారాల గడువు ఇవ్వాలని కోరగా, వారం రోజులు ఇచ్చేందుకు అధికారులు అంగీకరించారన్నారు. హైకోర్టు ఉత్తర్వులను పాటించాలని నిర్వాసితులకు సూచించానన్నారు. ఆ తర్వాత కొల్లు రవీంద్రను అరెస్ట్ చేశారని తెలిసి ఆయనకు మద్దతు తెలిపేందుకు వెళ్ళానన్నారు. ఈలోగా అన్యాయంగా ఇళ్ళను కూల్చివేశారన్నారు. తనపై కూడా కేసులు పెట్టి అరెస్ట్ చేశారన్నారు. ఈ ఇళ్ళ మీదుగానే వేసిన లేఅవుట్ లో ఫ్లాట్లను అమ్ముకునేందుకే కూల్చివేతలకు పాల్పడ్డారన్నారు. ఎమ్మెల్యే కొడాలి నానిని సాగనంపి బదులు తీర్చుకుంటానని సవాల్ చేశారు. ఎవరెన్ని కుతంత్రాలు చేసినా, కుయుక్తులు పన్నినా చివరకు న్యాయమే గెలుస్తుందన్నారు. న్యాయస్థానాలపై పూర్తి నమ్మకం ఉందన్నారు. భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఏ విధంగా ఉల్లంఘిస్తున్నారో చూస్తూనే ఉన్నామన్నారు. గత నాలుగేళ్ళుగా ప్రజలను ఇబ్బంది పెడుతూ ప్రజాస్వామ్య విలువలను పాటించకుండా వైసీపీ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నానికి ఇప్పటికైనా బుద్ధి రావాలన్నారు. గత 20ఏళ్ళుగా గుడివాడ నియోజకవర్గ ప్రజలను మభ్య పెడుతూ వస్తున్నారన్నారు. ఓట్లు వేసి గెలిపించినందుకు ఎన్నో కుటుంబాలు మోసపోయి రోడ్డున పడ్డాయన్నారు. తనకు ఒక్క అవకాశం ఇస్తే కొడాలి నాని చేసిన అరాచకాలు, దోపిడీలను అరికడతానన్నారు. గత నాలుగేళ్ళుగా గుడివాడ నియోజకవర్గంలో భయపడే పరిస్థితులు ఉన్నాయన్నారు. అటువంటి భయం లేకుండా చేస్తానని మాటిస్తున్నానన్నారు. వేల కోట్ల డబ్బు దోచుకుని కళ్ళు నెత్తికెక్కిమాట్లాడుతున్నాడన్నారు. చంద్రబాబు, లోకేష్ తో పాటు మహిళలపై కూడా అసభ్యంగా మాట్లాడుతున్నారన్నారు. మళ్ళీ అవకాశమిస్తే కొడాలి టాక్స్ వసూలు చేస్తారని హెచ్చరించారు. రాజకీయ విలువలు లేకుండా కొనసాగుతున్న దుష్టశక్తులకు గుణపాఠం చెప్పాలన్నారు. న్యాయస్థానాలపై నమ్మకం ఉండడం వల్లే విజయం సాధించామని, రాబోయే రోజుల్లో ప్రజలందరికీ అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే రావి హామీ ఇచ్చారు....

# అభ్యుదయ వాది, అంబేద్కరిస్ట్ బత్తుల వీరమ్మ ఆకస్మిక మృతి




నూజివీడు ప్రజా పాలన ప్రతినిధి:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పే బ్యాక్ టు ది సొసైటీ అనే నినాదానికి నిలువెత్తు నిదర్శనంగా రమాబాయి అంబేద్కర్ మహిళా సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలుగా, అభ్యుదయ వాదిగా, ప్రముఖ సామాజికవేత్తగా నిత్యం పలు సేవా కార్యక్రమాలు చేసే భత్తుల వీరమ్మ ఆకస్మిక మృతి అందరినీ కలచివేసింది. ఎనిమిది పదులు నిండినప్పటికీ ఎంతో చలాకీగా అన్ని కార్యక్రమాలలో పాల్గొంటూ తనదైన శైలిలో చలోక్తులు విసురుతూ, అందరినీ రంజింప చేస్తూ, పేదలు, అనాధలు, అన్నార్తులకు అన్ని వేళలా సహాయ సహకారాలు అందిస్తూ అందరికీ అమ్మలా నిలిచి ఆప్యాయత పంచుతూ, ఆర్థిక చేయూతనందించి భరోసా కల్పించిన భత్తుల వీరమ్మ ఆకస్మిక మృతిని నూజివీడు ప్రాంత ప్రజానీకం జీర్ణించుకోలేక పోతున్నారు. ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం, జనవరి 26 గణతంత్ర దినోత్సవాలను తమ ఇంటి పండుగగా నిర్వహిస్తూ, ప్రతి ఇంటా వెలుగులు విరజిమ్మాలని ఆశించిన మానవతావాది. కుల మతాలు వర్గ విభేదాలకు తావు లేకుండా అందరికీ ఆత్మీయురాలిగా నిలిచి, అనాధలకు అమ్మ స్థానం కల్పించి వేలాదిమంది విద్యార్థులను చదివించి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించిన గొప్ప సామాజిక వేత్తగా ఆంధ్ర రాష్ట్రమంతటా మా అమ్మ వీరంమ్మగా ఖ్యాతిగాంచారు. అనేక సందర్భాలలో నడిచి వస్తున్న మదర్ తెరిసా అని కలెక్టర్ స్థాయి అధికారులు పేర్కొనడంలో సేవా దృక్పథం వ్యక్తం అవుతోంది. బత్తుల వీరమ్మ మరణం అన్నార్తులకు తీరని లోటు గా పరిణమించింది. మెడికల్ డిపార్ట్మెంట్లో పూర్తిస్థాయి సేవలందించి, పదవీ విరమణ పొందిన తరువాత కూడా పేదల పట్ల ఎంతో దయ ప్రదర్శించడం అరుదైన ఘటన.

ఆధ్యాత్మిక ఆనందం:

సంఘ సేవ, సామాజిక సేవతో పాటు వ్యక్తిగతంగా ఆధ్యాత్మిక ఆనందం పొందేందుకు నడుంబిగించిన భత్తుల వీరమ్మ గొప్ప శివ భక్తురాలు. నిత్యం పార్వతీ పరమేశ్వరులకు పూజ చెయ్యనిదే గంగ కూడా ముట్టనని తన ఆత్మీయులతో అనేక సందర్భాలలో వీరమ్మ చెప్పటం భక్తికి తార్కాణం. శ్రీశైలం పుణ్యక్షేత్రంలోని చెమిటి మల్లయ్యగా పిలువబడే భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారి ఆలయ అభివృద్ధి కమిటీకి సభ్యులుగా బాధ్యతలు నిర్వహించారు. అక్కడ పేదల కోసం ఓ సత్రవ నిర్మించి, నిర్వహణ కోసం పెద్ద మొత్తంలో నగదు డిపాజిట్ చేసిన ఆధ్యాత్మికవేత్త వీరమ్మ. శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని దర్శించే భక్తులకు సునాయాసంగా స్వామివారి దర్శనం అయ్యేందుకు తన వంతు సిఫార్సులు చేస్తూ ఆధ్యాత్మిక సేవ అందిస్తూ తరించారు.


దేహమే దేవాలయం:

పరమేశ్వరుడు ప్రసాదించిన ఈ దేహం దేవాలయం తో సమానమని, ప్రపంచంలోనే అందాలను వింతలను వీక్షించే అవకాశం కలిగిన నేత్రాలు మనతో పాటే కుళ్ళిపోవటం, అగ్నికి ఆహుతి కావడం సబబు కాదని ఆధునిక ఆశయాలను పునికి పుచ్చుకున్న అభ్యుదయవాది వీరమ్మ. అందుకే తన మరణానంతరం కళ్ళను దానం చేయడం ద్వారా ఇరువురి జీవితాలకు వెలుగులను అందించాలని సదాశయంతో, వారి కుటుంబ సభ్యుల అనుమతితో నేత్రదానం చేశారు. సమాచారం అందుకున్న ప్రత్యేక వైద్య బృందం వీరమ్మ నేత్రాలను సేకరించారు. జీవితాంతం, జీవితానంతరం ఇతరులకు సేవ చేయుడమే పరమాత్మునికి చేసే నిజమైన సేవగా భావించిన బత్తుల వీరమ్మ.... భక్తులందరికీ నువ్వే ఆదర్శమమ్మ...

ప్రముఖుల నివాళి:

అభ్యుదయ వాది, సామాజికవేత్త, ఆధ్యాత్మిక వారధి, అన్ని తరాలకు ఆదర్శమూర్తి బత్తుల వీరమ్మ మృతికి శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ముద్రబోయిన వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు, ఏలూరు జిల్లా తెలుగు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వెూరంపూడి శ్రీనివాసరావు, టిడిపి నూజివీడు పట్టణ అధ్యక్షులు మలిశెట్టి జగదీష్, టిడిపి నూజివీడు మండల అధ్యక్షులు ముసునూరు రాజా, టిడిపి సీనియర్ నేతలు ఎనమదల సత్యనారాయణ (నాని), పాదం సత్యనారాయణ, గన్నవరం జడ్పిటిసి ఎలిజిబెత్ రాణి, దళిత బహుజన పరిరక్షణ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు అన్నవరపు నాగేశ్వరరావు లు ఘన నివాళి అర్పించారు. భౌతికకాయాన్ని సందర్శించి వీరమ్మ మృతికి సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## మానవ అక్రమ రవాణా మరియు బాల కార్మికుల నిర్మూలన అంశంపై శిక్షణ



మచిలీపట్నం : ప్రజాపాలన ఫిబ్రవరి 07 : మచిలీపట్నం కృష్ణా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నందు కృష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ మరియు ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా మరియు బాల కార్మికుల నిర్మూలన అనే అంశంపై శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మచిలీపట్నం కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు కృష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ అరుణ సారిక ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి అయిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా మరియు బాల కార్మికుల నిర్మూలన కోసం అనేక చట్టాలు చేసినప్పటికీ వాటి గురించి ప్రజల్లో అవగాహన లేక ఈ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి కాబట్టి వీటి గురించి అవగాహన కల్పించడం కోసం జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ వారు రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో కమిటీలను ఏర్పాటు చేసి ఈ కమిటీలలో ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, పోలీస్ అధికారులు, వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు, స్వచ్ఛంద సంస్థల సభ్యులతో ఏర్పాటుచేసి వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మానవ అక్రమ రవాణా నివారణకు ఈ కమిటీలు కృషి చేస్తాయని అమాయకులైన పేద ప్రజలు వారి యొక్క అవసరాల కొరకు ఇటువంటి అక్రమ రవాణాకు గురికాకుండా ఉండుటకు వారిని చైతన్యవంతులు చేయడం కోసం ఈ శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. ఇటువంటి వారిని గుర్తించినప్పుడు న్యాయ సేవ అధికార సంస్థకు సమాచారం అందించినట్లయితే సత్వరమే స్పందించి వారికి ఉచిత న్యాయం సహాయం అందించి తగు చర్యలు తీసుకుంటారని తెలియజేశారు.దీనికి సంబంధించి ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సభ్యులు గ్రేస్ అశ్విన్ క్రిస్టోఫర్ మరియు రిసోర్స్ పర్సన్ విలియమ్స్ క్రిస్టోఫర్ ఈ చట్టాల గురించి అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల శివరామకృష్ణ ప్రసాద్ ఆర్డీవో...పోలీస్ అధికారులు వివిధ ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు న్యాయవాదులు పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## మాతా శిశు మరణాల రేటును తగ్గించేందుకు వైద్యాధికారులు కృషి చేయాలి: జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా



మచిలీపట్నం కలెక్టరేట్ : ప్రజాపాలన ఫిబ్రవరి 07 : జిల్లాలో మాతాశిశు మరణాలు తగ్గించేలా వైద్య ఆరోగ్యశాఖ పటిష్టమైన ముందస్తు చర్యలు చేపట్టాలని, మాతా శిశుమరణాల రేటును తగ్గించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు.మంగళవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా వైద్యసేవల సమన్వయ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్సిహెచ్ నమోదు, మాతా శిశు మరణాలు, గర్భిణుల నమోదు, బాలింతలు గర్భిణులు, చిన్నారుల్లో పోషకాహార లోపాలు ఆస్పత్రుల్లో పరిసరాల పరిశుభ్రత తదితర అంశాల పురోగతి పై వైద్యాధికారుల నుంచి వివరాలు రాబట్టారు, గత సమావేశంలో తోట్లవల్లూరు కేసుకు సంబంధించి విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన వైద్యాధికారిపైచర్యలు ఏం తీసుకున్నారంటూ డిఎంహెచ్ ఓ డాక్టర్ గీతాబాయిని కలెక్టర్ ప్రశ్నించారు. కనీసం మెమోలు, వివరణ తీసుకోకపోతే ఈ సమావేశం నిర్వహించుకోవడం వలన ప్రయోజనం ఏమిటని కలెక్టర్ వైద్యాధికారులను నిలదీశారు. ప్రతి కాన్పు ఆసుపత్రి లోనే జరిగేలా చూడాలని సూచించారు. ఎన్సీడీ కేసులకు వెంటనే గుర్తించి వైద్యసేవలు అందించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఓపీడీ సేవలను పెంచాలన్నారు. పీహెచ్సీ ల్యాబ్లలో అన్ని రకాల పరీక్షలు చేయాలని, గర్భవతులను గుర్తించి మూడు నెలల్లో రిజిస్ట్రేషన్ చేయాలని అన్నారు. సిజేరియన్ కాన్పులను నిరోధించాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో సిజేరియన్ చేస్తే గుర్తించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రంనాలుగు గంటల వరకు సిబ్బంది కచ్చితంగా ఆసుపత్రిలోనే ఉండాలన్నారు. ఇటీవల మరణించిన గంట్రపు కావ్య, పామర్తి దివ్య, పాతూరి నాగమణి, పసుపులేటి రమ్యశ్రీ ఆ నలుగురి మరణాల ఏవిధంగా సంభవించాయో కలెక్టర్ సంబంధిత వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ముందుగా వైద్య చికిత్స అందించిన డాక్టర్ను ఈ మీటింగ్ పిలవకుండా, చివరిగా వైద్యం అందించిన రిఫరల్ హాస్పిటల్ వైద్యుడ్ని ఈ సమావేశానికి తీసుకురావడం ఏమిటని కలెక్టర్ మండిపడ్డారు. వారిని పిలవడానికి మీకు వచ్చిన ఇబ్బంది ఏమిటని డిఎంహెచ్ ను కలెక్టర్ అడిగారు. సర్జరీ కేర్ ఏవిధంగా తీసుకుంటున్నారని ప్రశ్నిస్తూ, శస్త్ర చికిత్స అనంతరం చనిపోయిన వారి కేసులు మీరు స్టడీ చేసి తనకు సమగ్రమైన నివేదిక ఇవ్వాలని ఈ సందర్భంగా కలెక్టర్ డీఎంహెచ్ ఓ కు సూచించారు. గుడ్లవల్లేరుకు చెందిన పామర్తి దివ్యకు సర్జరీ చేసే ముందు ఆమెకు దేహంలో ఇన్ఫెక్షన్ ఉందో లేదో తెలుసుకునేందుకు విఎస్ ఆర్ పరీక్ష చేసి న్యుమోనియా లక్షణాలు ఎందుకు పసిగట్ట లేకపోయారని సంబంధిత వైద్యుడిని కలెక్టర్ అడిగారు. అలాగే కనుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పసుపులేటి రమ్యశ్రీ మరణంపై కలెక్టర్ ఆరా తీశారు. మూడో కాన్పు కావడం,యాంటీ సైకోటిక్ మందులు ఆ పేషెంట్ వాడిన కారణంగా ఆపరేషన్ వికటించినట్లు సంబంధిత వైద్యుడు తెలియజేయడంతో జిల్లాకలెక్టర్ ఆ జవాబుకు సంతృప్తి చెందలేదు. గర్భిణులు కాన్పు నిర్వహణ సందర్భంలో చనిపోయినట్లయితే చనిపోవడానికి గల కారణాలను అన్వేషించి నివేదిక సమర్పించాలని కలెక్టర్ రంజిత్బాషా ఆదేశించారు. ఇకపై తరచుగా జిల్లాలోని పలు ఆసుపత్రులలో ముమ్మరంగా తనఖీలు నిర్వహిస్తామన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ జి. గీతా బాయి, డిసిహెచ్ డాక్టర్ శర్మిష్ట, ఇతర వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కోటప్పకొండ తిరునాళ్ల సందర్భంగా జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై పర్యవేక్షించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఫిబ్రవరి 7 ( ప్రజా పాలన ప్రతినిధి): కోటప్పకొండ తిరుణాలకు ప్రభలు కట్టుకుని వచ్చేవాళ్లు ఎలాంటి ఆందోళన చెందొద్దని ఎలమంద బ్రిడ్జి పనులు పూర్తి చేస్తామని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం యలమంద బ్రిడ్జి వద్ద జరుగుతున్న పనులను పై వర్యవేక్షించి,అనంతరం కోటప్పకొండ,కొండకావూరు, పమిడిమర్రు,వయ జేఎన్టీయూ మీదగా వినుకొండ నరసరావుపేట మెయిన్ రోడ్డు వరకు జరుగు రోడ్డు పనులను సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , మరియు అధికారులు వైఎస్సార్సీపీ నాయకులు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం ఏ విధంగా తిరణాలు జరిగిందో అదేవిధంగా కోటప్పకొండ తిరుణాల ఘనంగా జరుగుతుందని అన్నారు అన్ని పనులు పూర్తి చేస్తున్నామని ఎక్కడ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తున్నామని తెలిపారు అధికారులందరూ సహకరిస్తున్నారని కలెక్టర్ ఎస్పీ తదితర అధికారులు కలిసి కోటప్పకొండ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు తిరుణాలకు వచ్చే ప్రభల వాళ్ళు ఆందోళన చెందే అవసరం లేదని రోడ్లన్నీ పనులు పూర్తి చేస్తున్నామని ఎవరు ఇలాంటి ఇబ్బందులు పడే పరిస్థితి ఉండదని అన్నారు ఈ కార్యక్రమం లో అధికారులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కుమారదేవంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో హెూంమంత్రి



కొవ్వూరు ప్రజాపాలన ప్రతినిధి: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 91వ రోజు తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం కుమారదేవం గ్రామంలో హెూంమంత్రి తానేటి వనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని వృద్ధలు హెూంమంత్రి అడగక ముందే తమకు వస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. సీఎం జగన్ తమకు పెన్షన్, రైతు భరోసా, జీరో వడ్డీ రుణాలు వస్తున్నాయని సంతోషంగా హెూంమంత్రి తానేటి వనిత తెలిపారు.మంత్రివర్యులు తో పాటు జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ పోసిన శ్రీలేఖ, యం.పి.టీ యండపల్లి నటరాజారాణి,పంచాయతీ సర్పంచ్ కాసాని దుర్గ,మరియూ నాయకులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది,పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంకమ్మ దేవరతల్లి ఉత్సవాలు



నూజివీడు ప్రజా పాలన ప్రతినిధి:నూజివీడు మండలం రావిచర్ల గ్రామంలో వేంచేసియున్న బెజవాడ వారి ఇలవేల్పు శ్రీ అంకమ్మ దేవరతల్లి ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారికా రాము, నూజివీడు శాసనసభ్యులు మేక ప్రతాప్ తనయులు యువనేత మేక వెంకట వేణుగోపాల అప్పారావు (చంటి నాయన) ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూజివీడు మాజీ సమితి ప్రెసిడెంట్ స్వర్గీయ చెరుకూరి కుటుంబరావు, పుష్పావతమ్మ దంపతులు అమ్మవారి ఆలయ నిర్మాణం, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎంతో విలువైన స్థలాన్ని వితరణగా అందించటం అభినందనీయం.

## కోస్తాప్రభ ఎడిటర్ కుర్మా ప్రసాద్ ను పరామర్శించిన మిత్రులు



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ,కోస్తాప్రభ ఎడిటర్ కుర్మా ప్రసాద్ బాబు కు ఇటీవల రోడ్డు ప్రమాదం లో తీవ్రంగా గాయపడి ఆపరేషన్ తర్వాత కోలుకొని ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయిన విషయం తెలుసుకుని వారి నివాసం నందు పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.పరామర్శించిన వారిలో ప్రజాపాలన స్టేట్ బ్యూరో చీఫ్ అప్పాజీ ,జై మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గోగులమూడి రాము ,కొచ్చెర్ల సర్పంచి అలా.రాము మరియు కొచ్చెర్ల సచివాలయం కన్వీనర్ పాము రమేష్ తదితరులు ఉన్నారు.

## ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారా?..: కొల్లు రవీంద్ర అరెస్టు బాధాకరం



జి.కొండూరు:ఫిబ్రవరి 07: (ప్రజాపాలన న్యూస్):మండల కేంద్రమైన జి.కొండూరులో మంగళవారం తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళా కార్యదర్శి అంకెం ఇందిరా ప్రియదర్శిని జి.కొండూరు లోని టిడిపి కార్యాలయం నుంచి పత్రిక ముఖంగా మాట్లాడుతూ, ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారా?కొల్లు రవీంద్ర అరెస్టు బాధాకరమన్నారు.మచిలీపట్నంలో 50 కోట్ల విలువ చేసే 5 ఎకరాల భూమిని కబ్జా చేసి పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసినందుకు బిసి నాయకుడు కొల్లు రవీంద్ర ప్రశ్నించినందుకు అరెస్టు చేయడం సిగ్గుమాలిన పని అన్నారు.బిసిల గొంతు నొక్కాలని ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నాయని,అవి జరగవని,మీ అవినీతి అక్రమాలను ఎత్తి చూపే రోజులు దగ్గరలోనే వున్నయన్నారు.గతంలో కొల్లు రవీంద్ర మీద అక్రమ మర్డర్ కేసు పెట్టి 54 రోజులు జైల్లో పెట్టించారని,అయిన భయపడకుండా పోరాటం చేస్తున్నారన్నారు.గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు బిసి కుటుంబంలో పెద్ద చనిపోతే చంద్రన్న భీమా ఇచ్చేవారని,నేడు ఆ పథకం ఏమైందన్నారు.అలాగే బిసి పేద ఆడపిల్లల పెళ్లి భారం కాకుడదనే ఉద్దేశంతో టిడిపి హయాంలో చంద్రన్న పెళ్లి కానుక ఇచ్చేవారని,కానీ నేడు ఆ పథకం ఏమైందన్నారు.నేడు జగన్ మోహన్ రెడ్డి బిసి సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించి దోచుకుంటున్నారని, బిసిలకు స్థానిక సంస్థల రిజర్వేషన్ తగ్గించారన్నారు.రాష్ట్రంలో బిసి సోదరులు ఎదుర్కొంటున్న సమస్యల్ని ప్రశ్నిస్తున్నారని,బిసి సోదరుల మీద అక్రమ కేసులు,దాడులు జరపటం సిగ్గుచేటు అన్నారు. త్వరలోనే బిసిలందరు కలిసి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేటందుకు సిద్ధంగా ఉన్నారని అంకెం ఇందిరా ప్రియదర్శిని తెలిపారు.

## పవన్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ కార్యకర్త

**కీ"శే రెడ్డి రంగారావు,కుటుంబానికి 5లక్షల చెక్కు అందచేత కార్యక్రమం**



జి.కొండూరు:ఫిబ్రవరి 07 :(ప్రజాపాలన న్యూస్):మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహన్ రావు(గాంధీ) మంగళవారం పత్రిక ముఖంగా మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నం మండలం, తుమ్మలపాలెం గ్రామానికి చెందిన జనసేన పార్టీ కార్యకర్త కీ"శే రెడ్డి రంగారావు ఇటువలె ప్రమాదవశాత్తు మృతి చెందటం జరిగిందన్నారు.విషయం తెలుసుకున్న జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రెడ్డి రంగారావు కుటుంబానికి 8-2-2023 అనగా బుధవారం 10 గంటల 30 నిమిషాలకు కృష్ణాజిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ బండ్రెడ్డి రామకృష్ణ మరియు మైలవరం నియోజకవర్గ ఇన్ ఛార్జి అక్కల రామ్మోహన్ (గాంధీ),అలాగే జిల్లా కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో 5లక్షల రూపాయల చెక్కును అందచేయనున్నట్లు అక్కల రామ్మోహన్ రావు(గాంధీ)తెలిపారు.ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు,వీర మహిళలు పాల్గొవాలని మైలవరం నియోజవర్గ ఇన్ ఛార్జి అక్కల రామ్మోహన్ రావు(గాంధీ) కోరారు.

## జనసేన వైపు... సలాది చూపు...?

**బిజెపి నుండి జనసేనకి జంప్...!**
**బిజెపిలో వర్గ పోరు కారణమా...**
**త్వరలో పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరిక..**



కాకినాడ రూరల్... వలస పాకల గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ బిజెపి యువ నాయకులు సలాది శ్రీనివాస బాబు త్వరలో సొంతగూటికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరే అవకాశం కనిపిస్తుంది. బిజెపి పార్టీలో అంతర్గత కుమ్ములాట, వర్గ పోరు, ప్రధాన కారణమా అనే అనుమానం కనబడుతుంది. దేశంలో మోడీ అభివృద్ధి చూసి జనసేన నుండి బిజెపిలో చేరిన సలాది తదితర పరిణామాలతో జిల్లాలో బిజెపి పరిస్థితి చూసి ఇమడలేక రాష్ట్రానికి సరైన దిక్సూచి పవన్ కళ్యాణ్ అని నమ్మి, త్వరలో సొంతగూటికి చేరే ఆలోచనలో ఉన్నారా అనిపిస్తుంది.

## మామిడాడ గ్రామ శివారున సారా కాస్తున్నా వ్యక్తి అరెస్టు



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి : మామిడాడ గ్రామ శివారున సారా కాస్తున్నారని సమాచారం రావటం తో జగ్గంపేట ఎస్సై గారు తన సిబ్బంది వెళ్లి సారా కాస్తున్న రాయుడు శ్రీను వయస్సు (44) మామిడాడ గ్రామానికి చెందిన వ్యక్తిని అరెస్టు చేసి అతను వద్ద 5 లీటర్లు నాటు సారాయిని స్వాధీనం చేసుకుని ,100 లీటర్లు బెల్లపు ఊట ను ధ్వంసం చేయటం జరిగింది. సదరు వ్యక్తిపై జగ్గంపేట ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ గారు కేసు నమోదు చేసి,పెద్దాపురం కోర్టులో హాజరు పరచడమైనది

# డెల్టా ఆసుపత్రి యాజమాన్యం చొరవ అభినందనీయం

**క్రమం తప్పకుండా మంచి ఆహారపు అలవాట్లు, వ్యాయామం జీవన విధానం లో భాగం అవ్వాలి హెూం మంత్రి డా తానేటి వనిత - జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత**




రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: యాంత్రికమైన జీవన శైలి విడనాడి ఆరోగ్యవంతమైన జీవన విధానం, నిర్దేశిత పరీక్షలు ద్వారా క్యాన్సర్ బారిన పడకుండా ఉండగలుగుతామని రాష్ట్ర హెూం మంత్రి డా తానేటి వనిత పేర్కొన్నారు.మంగళవారం ఉదయం స్థానిక కోటిపల్లి బస్టాండ్ నుంచి పుష్కర్ ఘాట్ వరకు డెల్టా ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన కోసం నిర్వహించిన " 2 కె రన్ " లో హెూం మంత్రి, కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హెూం మంత్రి డా తానేటి వనిత మాట్లాడుతూ, క్రమబద్ధకరమైన వ్యాయామ శైలి కి అలవాటు పడాలని, ప్రతి రోజూ ఉదయం పూట వ్యాయామం చేయడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యవంతంగా ఉండేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఎక్కువగా మహిళల్లో బ్రెస్ట్, గర్భాశయ క్యాన్సర్ ను గుర్తించడం జరుగుతోందని అన్నారు. మంచి అలవాట్ల వల్ల క్యాన్సర్ రాకుండా నివారించడం సాధ్యం కాని వంశ పారంపర్యంగా వొచ్చే వారి విషయంలో మనో ధైర్యం తో ఉండాలన్నారు. క్యాన్సర్ ను సరైన సమయం లో గుర్తించ గలిగి వైద్యం పొందడం వల్ల చికిత్స చేయడం సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. క్యాన్సర్ ను గుర్తించేందుకు అందుబాటులో ఉన్న వైద్య పరీక్షలు తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ చేసుకోవడం చాలా అవసరం అన్నారు. జంక్ ఫుడ్స్ తినడం మానివేయడం ద్వారా ఆరోగ్యవంతమైన ఆహార అలవాట్లు తో ఆరోగ్యము పొందడం సాధ్యం అవుతుందని మంత్రి వనిత అన్నారు. మనం, మన తో మన పిల్లలకు మంచి ఆహారపు అలవాట్లు, వ్యాయామం చేయడం ఆరోగ్య వంతమైన బిడ్డలను సమాజానికి అందించడం సాధ్యం అన్నారు. ఇప్పుడు చిన్నపిల్లల్లోనే షుగర్, బిపి వంటి లక్షణాలు కనిపిస్తున్నయని, ఇది చాలా బాధాకరమైన విషయం అన్నారు. జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత మాట్లాడుతూ, క్యాన్సర్ ను ముందస్తు గా గుర్తించడం ఎలా, అందుకు ఏ విధమైన పరీక్షలు చేసుకోవాలి, క్యాన్సర్ వచ్చే వారిలో గుర్తించదగిన లక్షణాలు పై ప్రజల్లో అవగాహన కల్పించడం ముఖ్యం అన్నారు. "చికిత్స కంటే నివారణ" ముఖ్యం అన్న సూక్తి ని కలెక్టర్ ఉదహరించారు. ఎటువంటి సందేహం లేకుండా క్యాన్సర్ లక్షణాలు తెలుసుకుని వాటికి సంబంధించిన పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యం అన్నారు. పురుషుల్లో కంటే మహిళల్లో క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. మహిళల్లో ఛాతీ, గర్భాశయ క్యాన్సర్ గుర్తించే ఆధునిక టెస్ట్ లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. వ్యాధి బారిన పడిన తదుపరి చికిత్స కంటే వ్యాధి లక్షణాలు గుర్తించి నివారణ చర్యలు ముఖ్యం అన్నారు. ముఖ్యంగా యువత సమాజంలో అవగాహన కలిగచేసే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డెల్టా ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ ఆర్ భాస్కర్ చౌదరి, ఎం డి. డాక్టర్ బొమ్మిరెడ్డి శ్రీనివాస్, ఈ డి డాక్టర్ నితిన్, సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ సుమంత్, రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ ఫణీంద్ర, న్యూరోసర్జన్ డాక్టర్ గీతా శ్రవణ్ న్యూరో పిజిషియన్ డాక్టర్ రాజ్యలక్ష్మి , రేడియాలజిస్ట్ డాక్టర్ హరి కిషన్, పల్మోనాలజిస్ట్ డాక్టర్ రవి కుమార్, పలు కళాశాల విద్యార్థిని లు, డెల్టా హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తుగా క్యాన్సర్ వ్యాధిని గుర్తించే పరీక్షలు నేడు అందుబాటులో ఉన్నాయి: జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత



రాజమహేంద్రవరం: ప్రజా పాలన ప్రతినిధి: మంగళవారం ఉదయం జిల్లా ఆసుపత్రి లో ఐ ఎం ఐ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఒకరోజు నిర్వహిస్తున్న క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా కే. మాధవీలత మాట్లాడుతూ, క్యాన్సర్ పై సరైన అవగాహన లేకపోవడం వల్ల తొలి దశలో క్యాన్సర్ కారకాలను గుర్తించ లేక పోతున్నట్లు పేర్కొన్నారు. క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించే అవకాశం నేడు అందుబాటులో ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో, వివిధ స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ ఆసుపత్రుల ఆధ్వర్యంలో ఉచితంగా స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాటిని సద్వినియోగం చేసుకోని క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించడం ద్వారా సరైన సమయం లో చికిత్స పొందడం సాధ్యం అవుతుందని అన్నారు. ఎక్కువ మంది మగ వారు ఎదుర్కొనే సమస్యలు ప్రోస్టేట్ క్యాన్సర్ కాగా, మహిళల్లో ఛాతీ, గర్భాశయ క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువ గుర్తించడం జరిగిందన్నారు. ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కేన్సర్ నిర్ధారణ మెడికల్ క్యాంప్స్, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు టీచింగ్ ఆసుపత్రుల్లో కూడా కేన్సర్ కు చికిత్స అందించడం జరుగుతుందన్నారు.జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ, క్యాన్సర్ వ్యాధిని క్రమశిక్షణ కలిగిన జీవన విధానం ద్వారా ఎదుర్కొనడం సాధ్యం అన్నారు. క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించే అవకాశం ఉన్న సందర్భాల్లో ఎటువంటి సంకోచం లేకుండా తప్పనిసరిగా పరీక్షలు చేసుకోవాలని సూచించారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వారు మనో నిబ్బరం కలిగి ఉండి, మందులు వాడడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడే అకాశముందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఐ ఎం ఎ అధ్యక్షులు డా ఎస్. గురు ప్రసాద్, డా. పద్మ లత, జీ ఎస్ ఎల్ ఆసుపత్రి క్యాన్సర్ స్పెషలిస్ట్ డా. విశ్వనాథ్, డెల్టా ఆసుపత్రి అంకాలజిస్ట్ డా స్ఫూర్తి, జిల్లా ఆసుపత్రి డి ఎం ఓ డా. ఆనంద్, డాక్టర్ లు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## ప్రభుత్వ విప్ ఉదయభాను మర్యాద పూర్వకంగా కలిసిన నంబూరు రవి



జగ్గయ్యపేట ఫిబ్రవరి 7 ప్రజాపాలన ప్రతినిధి విజయ వాడ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవ స్థాన ధర్మకర్తృత్వ మండలి సభ్యులుగా పట్టణ వైఎ స్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నంబూరి రవి నియమితులైన సందర్భంగా మంగళవారం నాడుఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ సామినేని ఉదయభానుని మర్యాదపూర్వకంగా కలిశారు,అనంతరం ఉదయ భాను ఆయనను అభినందించారు.ఈ సందర్భంగా నంబూరు రవి మాట్లాడుతూ నాకు ఇంతటి అవకా శాన్ని కల్పించిన ఉదయభానుకి రుణపడి ఉంటానని అన్నారు,అలాగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో కేడీసీ సీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,ఎంపీపీ మా ర్కపుడి గాంధీ,ఎస్టి విభాగం అధ్యక్షులు బద్దు నాయ క్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పింగళి నరసింహారెడ్డి,త దితర నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృతంగా ప్రచారం చేయాలి-డాక్టర్. ఆర్. మనోహర రెడ్డి




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ యన్. టి. ఆర్ జిల్లా అధ్యక్షులు బేతు రామమోహన రావు వెలగపూడి సచివాలయంలో రోడ్లు భవనాల మాజీ చీఫ్ ఇంజినీర్ ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాడు నేడు విభాగంలో టెక్నిక్ డైరెక్టర్ డాక్టర్ రఘుపతి మనోహరరెడ్డి ని మర్యాదగా పూర్వకంగా కలిసి గతనెలలో రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ నిర్వహించిన అంశాలతో కూడిన వివరాల పీడీఫ్ ఫైల్(డిజిటల్) అందజేశామని తెలిపారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృతంగా ప్రచారం చేయడానికి యన్. జి. ఓ లని భాగస్వామ్యం చేయాలిసిన అవసరం ఉందని డాక్టర్ రఘుపతి మనోహరరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా యన్. టి. ఆర్ జిల్లా అధ్యక్షులు బేతు రామమోహనరావు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఒక మహిళ "రోడ్డు ప్రమాదాల నివారణకు స్వచ్ఛంద సంస్థ ను నెలకొలిపి ఆ సంస్థ లో మమ్మల్ని భాగస్వామ్యం చేయడం వల్లనే రాష్ట్ర ప్రభుత్వం నాకు రిపబ్లిక్ డే సందర్భంగా ప్రశంసా పత్రం జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు అందజేశారు అని,యన్. జి. ఓ కి ప్రోత్సాహం ఇచ్చిన మీదటే ఈ రోజు అన్ని జిల్లాల్లో రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ ప్రాంతీయ కమిటీలు ఏర్పాటు చేసి స్వచ్ఛందముగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆలోచనలకి అనుగుణంగానే "రోడ్డు ప్రమాదాల రహిత రాష్ట్రం" కోసమే మా వంతు గా పనిచేస్తున్నాము అని బేతు తెలిపారు. తదనంతరం రోడ్డు భద్రతా సూచనల తో కూడిన రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్, ఇంజినీరింగ్, ఎమర్జెన్సీ, ఎన్ఫోర్స్మెంట్ తోకూడన, హెల్మెట్ సీట్ బెల్టు తో కూడిన, థింక్ రోడ్డు సేఫ్టీ తో కూడిన ప్రచార సామగ్రి ని విడుదల చేశారు ఈ కార్యక్రమంలో రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ రాష్ట్ర సలహా దారు పి. లక్ష్మీ భీమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్. బంగారయ్య పాల్గొన్నారు


PAY BACK TO SOCIETY — SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
బుధవారం 08, ఫిబ్రవరి 2023

# అమెరికా విష సంస్కృతి

అమెరికాలో గన్ కల్చర్ కొత్త కాకపోయినా, ఈ మధ్య రోజూ తుపాకీ కాల్పుల్లో అనేక మంది మరణిస్తున్నారు. లేదా గాయపడుతున్నారు.వీరిలో తెలుగు వారుండటం బాధాకరం. తాజాగా,విశాఖ విద్యార్థి దేవన్ష్ అనే విద్యార్థి . తీవ్రంగా గాయపడిన తొమ్మిది మందిని చికాగో ఆస్పత్రి లో చేర్చారు. రెండు రోజుల క్రితం కాలిఫోర్నియాలో ఒక విద్యార్థిజరిపిన కాల్పుల్లో పది మంది మరణించారు. తుపాకుల సంస్కృ తి అమెరికా ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నా, ప్రధాన రాజకీయ పార్టీలైన రిపబ్లికన్, డెమోక్రాటిక్ పార్టీలు ఎన్నికల ముం దు ఇచ్చే వాగ్దానాలకు కట్టుబడి ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా, తుపాకుల లైసెన్సుల సంఖ్యను పెంచుకుంటూ పోతోంది. తుపాకుల సంస్కృతికి బలి అవుతున్నవారిలో చదువుకుంటున్న వారే కాకుండా, ఉ ద్యోగాలు చేసుకుం టున్న వారున్నారు. అమెరికాలో చదువు, ఉద్యోగం అంటే ఎంతో ఇష్టపడి వెళ్ళే వారిలో మధ్యతరగతి వారే ఈ సంస్కృతి వల్ల ఎక్కువగా నష్టపోతున్నారు. అమెరికా లో తుపాకీ చేతిలో ఉంటే ఎవరు ఏ సమయంలో కాల్పు లు జరుపుతారో తెలియదు. అక్కడ భద్రతాసిబ్బంది గస్తీ తిరుగుతున్నా సామాన్యుల ప్రాణాలకు రక్షణ లేదు. తుపాకీ లైసెన్స్‌ని సంపాదించడం ఎంతో తేలిక.అది చేతి లో ఉంటే ఆత్మహత్యలు చేసుకుంటారు కొందరు. ఎదుటి వారిపై కాల్పులు జరుపుతారు మరి కొందరు. ఏడాదికి 40,600 మందిఈ తుపాకీ సంస్కృతికి మరణిస్తున్నట్టు సర్వేలో తేలింది. అమెరికాలో స్వేచ్ఛ ఎంత ఉందో ప్రజల ప్రాణాలకు అంతకు ఎన్నో రెట్లు రిస్క్ ఉంది.అమెరికాలో తుపాకుల సంఖ్య అక్కడ జనాభాతో పోటీ పడుతోందన్న వ్యాఖ్యల్లో అసత్యం లేదు. వ్యంగ్యం అంతకన్నా కాదు. తుపాకీ లైసెన్సులు సంపాదించడం అక్కడ ఎంతో సులభం. పెద్ద వారి వద్దనే కాదు.పిల్లల వద్ద తుపాకులు ఉండటం అక్కడ నేరం కాదు. అందుకే, అమెరికాలోని పాఠశాల్లో,కాలేజీల్లో కాల్పుల మోతలు ఈ మధ్య ఎక్కు వ అవుతున్నాయి. ప్రతి వంద మందికీ 121 తుపాకులు న్నట్టు సర్వేలో తేలింది. యెమన్‌లో ప్రతి వంద మంది లో 52 మందికి గన్‌లు ఉన్నాయి. అమెరికా తర్వాతి స్థానంలో యెమన్ ఉంది. అంతర్జాతీయంగా ఇంకా పెక్కు నగరాలు, ప్రాంతాల్లో తుపాకీ సంస్కృతి రాజ్యమే లుతోంది. ప్రపంచంలో తమది అతిపెద్ద ప్రజాస్వామిక దేశమని చెప్పుకునే అమెరికాలోఈ విష సంస్కృతి ఒక్క రోజులో కాదు. అనేక సంవత్సరాల నుంచి చాపకింద నీరులా వ్యాపిస్తోంది. ఇతర దేశాల నుంచి వచ్చిన వారిపై ఓ కన్నేసి ఉంచుతారు.అందులో భారతీయులం టే వారికి ఆప్యాయంతో పాటు ద్వేషం కూడాఉంది.దేశంలోని ఉద్యోగాలన్నీ విదేశీయులు ముఖ్యంగా చైనీయులు, భారతీయులు కొల్లగొట్టుకుని పోతున్నారన్న దుగ్ధ కూడా ఉంది. పాలకులను బట్టి ఇది మరింత ఎక్కువ అవుతూ ఉంటుంది. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షునిగా ఉన్నప్పుడు అక్కడి ఎన్నారైల ఓట్ల కోసం మన ప్రధాని నరేంద్ర మోడీని పొగిడేవారు.ఆయన హయాంలో భారతీయు లపై అనేక దాడులు జరిగాయి. ముఖ్యంగా, గ్యాస్ స్టేషన్ల లో, రెస్టారెంట్లలో పని చేసే వారిపై ఎక్కువగా కాల్పులు జరిగాయి. ఆయన మోడీతో ముసిముసి నవ్వులతో మాట్లాడుతుండగానే, ఆ వైపు భారతీయుల ప్రాణాలు కాల్పుల మోతలో గాలిలో కలిసి పోతూ ఉండేవు.బిడెన్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఈ సంస్కృతి మరింత పెరిగింది.ఉన్నత పదవుల్లో, ఉద్యోగాల్లో తమ దేశంలో స్థిరపడిన భారతీయులను నియమిస్తున్నామం టూనే చదువు కోసం వెళ్ళిన వారినీ, చదువుకుంటూ ఉద్యోగాలు చేసుకుంటున్న వారినీ తుపాకీ కాల్పులకు బలి చేస్తున్న వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవడం లేదు. తమ అవసరాల కోసమే వారు ఇతర జాతుల వారిని వృత్తి ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నారు. అక్కడ శ్వేతి జాతి అభిమానం మెండుగా ఉంది. నల్లజాతీయుల కన్నా, తెల్ల జాతీయుల వద్దే తుపాకులు ఎక్కువ ఉన్నా యి. రెస్టారెంట్లలో చిన్న తగాదాలకే రెచ్చిపోయి కాల్పు లు జరపడం శ్వేతజాతీయులకు అలవాటు.అక్కడ కొత్తగా వచ్చిన వారి గురించి నిమిషాలు,సెకన్ల మీద ఆరా తీస్తారు.వారిని బెదిరించి డబ్బు గుంజుతారు. ఇవ్వని వారితో ఘర్షణకు దిగి కాల్పులు జరుపుతారు. తుపాకు లున్నది రిపబ్లికన్ పార్టీ సానుభూతి పరులవద్దనే. అందు కే, ఆ పార్టీ తుపాకుల నియంత్రణకు అడ్డు పడుతోంది. ట్రంప్ అధికారంలో ఉన్నప్పుడు దీనిపై పెద్ద వివాదమే చెలరేగింది. ట్రంప్ అనుచరులు అమెరికా చట్టసభ భవనంపైనే దాడి చేసేందుకు యత్నించారు. ఎంతో భవిష్యత్ ఉన్న తెలుగు సాఫ్ట్ వేర్ ఇంజనీర్ శ్రీనివాస్ కూచిభొట్లను దుండగుడుఒకరు కాల్చి చంపాడు. అలాంటివి మన దృష్టికి రాని ఘటనలు అనేకం. గన్ కల్చర్ కారణంగా ఇటీవల మన విద్యార్థులు, యువకు లు బలైపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. అమెరికా తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంచుకోవడానికి ఉర్రూతలూగుతున్న ప్రధాని మోడీ ఈ విషయమై దృష్టి ని కేంద్రీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


## భూస్వరం



ఈ నేలా ఈ ఆకాశం
యుద్ధాలని ఓడించాయి
అశోకునికి అహింసను
బోధించాయి
దాష్టీకానికిజి
ఎదురుగా నిలబడే
గున్నమ్మల్లకు నిర్మలక్కలకు
జన్మనిచ్చినవిజి
నాగావళీ వంశధారల పరుగులతో
కరువును ఓడించినవి
ఆదివాసీ విల్లంబులతో
రాజ్యాన్నే నిలువరించిన
మహేంద్ర గిరులివి
తడ భూములను కొల్లగొట్ట వచ్చిన
థర్మల్ రాకాసులను
వడిసెల రాయితో పారదోలినవి
నెత్తుటి త్యాగాలతో భూదేవి నుదుట
తిలకంగా మెరుస్తున్నవి
కళింగ సీమ ఇది
అమాయకంగా కనిపించే
ధిక్కార భూస్వరమిది!

– కెక్యూబ్


# భావితరాలకు మిగిలేది అప్పులే!




తెలంగాణ బడ్జెట్ బడుగుల కోసం కాదు, బడాబాబుల కోసం అని మరోమారు రుజువైంది. విద్య, వైద్యం, ఉపాధి కల్పన రంగాలకు కేటాయింపులు నానాటికీ తగ్గిపోతున్నాయి. మాది 'కుటుంబ పాలనే' అని కేటీఆర్ ఉద్ఘాటించినట్టుగా, ఆయన శాఖలకు మొత్తం బడ్జెట్లో 15వేలకోట్లకు పైగా కేటాయింపులు జరిగాయి. హరీశ్ రావు మంత్రిగా ఉన్న ఆర్థిక, వైద్యశాఖలకు 61,910కోట్ల కేటాయింపులున్నాయి. రెవెన్యూకు 3,560 కోట్లు అదనం. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఉన్న ఇరిగేషన్‌కు 26,885 కోట్లు, సామాజిక మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలోని పంచాయతీరాజ్‌కు 31,426కోట్లు, సన్నిహితమంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి శాఖ రోడ్లు–భవనాలకు 22,260 కోట్లు కేటాయింపులు జరిగాయి. మొత్తం బడ్జెట్ 2.90 లక్షల కోట్లలో తమ చేతిలో కీలక శాఖలున్న కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌లకే 37శాతం నిధులుపోగా, పంచాయతీరాజ్, రోడ్లు, భవనాలను కూడా కలుపుకొంటే బడ్జెట్‌లో 55శాతం (1,61,816కోట్లు). ఈ 1.61 లక్షల కోట్లు రాష్ట్రాభివృద్ధికే ఖర్చు చేయవచ్చు కానీ, ఇంత భారీమొత్తం ఎవరెవరిచేతుల్లో ఉంది, వారు ఎవరి కోసం ఎలా ఖర్చు చేస్తారనే స్పష్టత ప్రజలకు ఉండాలి. లక్షల కోట్లను గుప్పిట్లో పెట్టుకొని, తమవారికి కాంట్రాక్టులు కట్టబెట్టి, మరోసారి అందలం ఎక్కాలనే ఆరాటం తప్ప, అభివృద్ధిపైన, భవిష్యత్ తరాలపైనా ఈ బడ్జెట్‌లో ఆలోచనేదీ కనబడటం లేదు. భవిషత్తుకు భరోసా అంటే విద్య, వైద్యం, ఉపాధి, నైపుణ్యకల్పనలకు అధిక నిధుల కేటాయింపు జరగాలి. విద్యపై తమ మొత్తం బడ్జెట్ వ్యయంలో మిగతా రాష్ట్రాలు సగటున 15.2 శాతం కేటాయిస్తే, తెలంగాణలో 7శాతం మించటంలేదు. రాష్ట్ర జీఎస్‌డీపీలో 6శాతం. కేటాయింపులు ఉండాల్సిందిపోను ఒకశాతం మించలేదు. జీఎస్‌డీపీ పెరిగినట్టు గొప్పకుపోతున్న వారు విద్యకు కేటాయింపులు ఎందుకు తగ్గుతున్నాయో చెప్పాలి కదా. గత బడ్జెట్‌లో యూనివర్సిటీల అభివృద్ధి కోసం కేటాయించిన 500కోట్లను పూర్తిగా ఖర్చు చేయని ప్రభుత్వం, ఇప్పుడూ అదే తరహాలో 500కోట్లు కేటాయించింది. పాఠశాల, మాధ్యమిక విద్యపై కూడా అదే తరహా నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారు. వైద్యంపై ఇతర రాష్ట్రాలు తమ బడ్జెట్ వ్యయంలో సగటున ఆరేడుశాతం నిధులను కేటాయిస్తే, తెలంగాణ కేటాయిస్తున్నది ఐదుశాతం లోపే. మూడేళ్ళుగా ఎదుర్కొన్న కరోనా సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకొనైనా వైద్య, మౌలిక సదుపాయాల కల్పనకు, ప్రభుత్వ దవాఖానాల బాగుకోసం కోసం నిధులు కేటాయించి ఉంటే బాగుండేది. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తామని చెబుతున్న ప్రభుత్వం, ఎఐ, బ్లాక్‌చైన్ టెక్నాలజీస్, స్పేస్ టెక్, బిగ్ డాటా వంటి రంగాల్లో నైపుణ్యాలు కల్పించాల్సి ఉండగా, అందుకు నిధులు కేటాయించలేదు. ఐటీ సెక్టారుకు 366 కోట్లు మాత్రమే దక్కింది. ఉపాధి, కార్మిక నైపుణ్యాల కల్పనకు 542కోట్లు మాత్రమే కేటాయించింది. నిరుద్యోగ భృతి విషయంలో నిరుద్యోగులకు నిరాశే మిగిలింది.రాష్ట్ర ఆవిర్భావం తర్వాత పాఠశాలలు, గురుకులాలు, కాలేజీల సంఖ్య డబుల్, ట్రిబుల్ అయిందని చెప్పుకున్న ప్రభుత్వం నిధుల్ని డబుల్ చేయకుండా, సగం తగ్గించేసింది. పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి అనుగుణంగా జీతాల్ని, సౌకర్యాలని పెంచుకున్న, కొత్త కలెక్టరేట్లను, సచివాలయాన్ని నిర్మించుకున్న ప్రభుత్వం – మెస్ చార్జీలు, ట్యూషన్ ఫీజులు పెంచలేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ విద్యార్థుల సదుపాయాల కోసం, హాస్టల్ స్వంత భవనాల కోసం నిధులు ఇవ్వకుండా ముంచింది. ఆకాశంలో సగం అంటూ మహిళల గురించి మాట్లాడే ప్రభుత్వం మహిళా సంక్షేమం, పిల్లలు, వృద్ధులకు కలిపి 2,131 కోట్లు మాత్రమే కేటాయించింది. దేశమంతా మహిళా బడ్జెట్‌పై చర్చ జరుగుతుంటే తెలంగాణ మాత్రం అరకొర నిధులతో చేతులు దులుపుకుంది. మహిళా యూనివర్సిటీ విషయంలో అతీగతీ లేదు. దళితబంధుకు గత ఏడాది మాదిరిగా అవే 17,700 కోట్లు కేటాయించి, టీఎస్ ప్రైడ్ లాంటి పథకాలను పాతర పెట్టింది. గిరిజన బంధు విషయంలో గిరిజనులకు నిరాశే మిగిలింది. మిగులు రాష్ట్రం అని చరిత్రలో చెప్పుకున్న గొప్పగొప్ప మాటల్ని ఇప్పుడు పూర్తిగా మార్చివేసి, వచ్చే ప్రభుత్వం కనీసం అభివృద్ధి పనుల కోసం ఆలోచించలేనంత భయంకరంగా అప్పులు చేశారు. ఇప్పటికే 1.44 లక్షల కోట్ల మేర బడ్జెటేతర అప్పులు తెచ్చింది ప్రభుత్వం. ఇక 2022–23లో 52,167కోట్లు అప్పు తెచ్చిన ప్రభుత్వం ఈ సారి మాత్రం 70వేల కోట్లకు పైగా అప్పు చేస్తే తప్ప మనుగడ సాగించలేని పరిస్థితి ఏర్పడింది. కేంద్రం నుంచి వచ్చే గ్రాంటులు, పన్ను పరిహారాలు తక్కువగానే వస్తాయని తెలిసినప్పటికీ, ఎక్కువగా చూపిస్తూ, బడ్జెట్ పెంచి బిల్డప్ ఇస్తున్నారు. కేంద్రం నుండి నిధులు రాకపోయేసరికి, మళ్ళీ అప్పుల్ని చేసి రాష్ట్రాన్ని ఆగం చేస్తున్నారు. రాష్ట్రం తన 'ఆర్థిక క్రమశిక్షణను' కోల్పోయింది. నీళ్ళు, నిధులు, నియామకాల్లో అన్యాయాన్ని ప్రశ్నిస్తూ ప్రాణాలు వదిలిన అమరుల త్యాగాలకు విలువ, గౌరవం దక్కాలంటే రాష్ట్ర నిధుల్లో సముచితవాటా బడుగులకు కేటాయించాలి. లేదంటే అమరుల ఆశయాలను అవమానించినట్టే.

# న్యాయ పోరాటాల మహాయోధుడు

ఐదుదశాబ్దాల క్రితం భారతీయ ప్రజాస్వామ్యం 'చీకటి రోజుల'ను చవిచూసింది. ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 1975 జూన్ 25న ఎమర్జెన్సీ (అత్యవసర పరిస్థితి)ని విధించారు. ఇందిర నిర్ణయం భారత ప్రజాస్వామ్య సంస్థలకు ముఖ్యంగా న్యాయవ్యవస్థకు ఒక పరీక్షగా పరిణమించింది. ఇందిర తప్పనిసరిగా ఇటువంటి విషమ నిర్ణయం తీసుకోవడానికి నిర్ణయాత్మక కారకుడు ప్రముఖ న్యాయవాది శాంతిభూషణ్. కత్తివాదర లాంటి తన వాదనలతో దేశ పాలనాధికారంపై ఆమె పట్టు సడలిపోయేలా చేసిన న్యాయ పోరాట యోధుడు ఆయన. అధికారాన్ని కాపాడుకునేందుకు గత్యంతరం లేని పరిస్థితులలో ఇందిర అత్యవసర పరిస్థితిని విధించారు. 1971 సార్వత్రిక ఎన్నికలలో రాయ్‌బరేలి నియోజక వర్గంలో ఇందిర అక్రమాలకు పాల్పడడం ద్వారా విజయాన్ని సాధించారని ఆరోపిస్తూ ఆమె ప్రత్యర్థి రాజ్ నారాయణ్ అలహాబాద్ హైకోర్టులో కేసు దాఖలు చేశారు. ఆయన తరపున శాంతిభూషణ్ వాదించారు. రాజ్ నారాయణ్‌కు అనుకూలంగా తీర్పు వచ్చింది. ఎన్నికల్లో ఇందిర అక్రమ, అవినీతికరమైన పద్ధతులకు పాల్పడ్డారని ఆ ఉన్నత న్యాయస్థానం నిర్ధారించింది. లోక్‌సభలో ఆమె సభ్యత్వాన్ని రద్దు చేసింది. అంతేకాక, ఆ తరువాత ఆరు సంవత్సరాల పాటు ఎన్నికలలో పోటీ చేయకూడదని ఆమెపై ఆంక్షలు విధించింది.అలహాబాద్ న్యాయస్థానంలో ఓటమి అంతిమంగా అత్యవసర పరిస్థితి విధింపునకు దారితీసింది. ఇంకా పలు తీవ్ర పర్యవసానాలకు కారణమయింది. ముఖ్యంగా న్యాయవ్యవస్థలో రాజ్యాంగ విరుద్ధమైన పరిణామాలను పురిగొల్పింది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి దక్కవలసిన న్యాయమూర్తికి ఆ గౌరవాన్ని నిరాకరించి, తనకు అనుకూలంగా వ్యవహరించే మరొక న్యాయమూర్తిని ఆ అత్యున్నత రాజ్యాంగ పదవికి ఇందిరాగాంధీ ఎంపిక చేశారు. ఈ సంఘటనలన్నీ 1977 సార్వత్రిక ఎన్నికలలో ఆమె ప్రభుత్వ పరాజయానికి విశేషంగా దోహదం చేశాయి.కొద్ది రోజుల క్రితం 97 ఏళ్ల పండు వయసులో తుది శ్వాస విడిచిన శాంతి భూషణ్ 1977–79 సంవత్సరాల మధ్య మొరార్జీ దేశాయి ప్రభుత్వంలో న్యాయశాఖ మంత్రిగా ఉన్నారు. మొరార్జీ ప్రభుత్వం పతనం అనంతరం 1980లో ఏర్పాటైన భారతీయ జనతా పార్టీ సంస్థాపక సభ్యులలో ఆయన కూడా ఒకరు. 1986 వరకు ఆయన ఆ పార్టీ కోశాధికారిగా ఉన్నారు. 1984లో ఇందిరాగాంధీ హత్యానంతరం జరిగిన సార్వత్రిక ఎన్నికలలో రాజీవ్ గాంధీ 'మతతత్వ ఎజెండా'తో కాంగ్రెస్‌కు విజయం సాధించారని శాంతి భూషణ్ గట్టిగా అభిప్రాయపడ్డారు. దీనిపై ఆయన తన పార్టీ అగ్రనాయకుల అనుమతితో సుప్రీంకోర్టులో ఒక పిటీషన్ దాఖలు చేశారు. అయితే బీజేపీ అగ్రనాయకులు ఆ పిటీషన్‌తో తమకుగానీ, పార్టీకి గానీ సంబంధం లేదని మాట మార్చారు. దీంతో శాంతి భూషణ్ బీజేపీ నుంచి వైదొలిగారు. 'కోర్టింగ్ డెస్టినీ' అన్న తన పుస్తకంలో భారతీయ జనతా పార్టీనుంచి తాను బయటకు రావడానికి దారి తీసిన పరిస్థితులను శాంతి భూషణ్ విపులంగా వెల్లడించారు.అలహాబాద్‌లోని ఒక ప్రముఖ న్యాయవాది కుటుంబం నుంచి ప్రభవించిన న్యాయకోవిదుడు శాంతి భూషణ్. ఆయన న్యాయవాద వృత్తి జీవితం ప్రజాప్రయోజనాలకు అంకితమయింది. సుదీర్ఘ వృత్తి జీవితంలో రాజ్యాంగ సంస్థల స్వతంత్రత, న్యాయవ్యవస్థ జవాబుదారీతనానికి సంబంధించిన ఎన్నో కేసులలో ఆయన తన పటిష్ఠ వాదనలతో న్యాయాన్ని నిలబెట్టారు. 1980 దశకం తుది సంవత్సరాలలో సహచర న్యాయకోవిదులు వివిమ్ తార్కుండే, ఫాలి నారిమన్, అనీల్ దివాన్‌లతో కలసి 'సెంటర్ ఫర్ పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్' (సిపిఐఎల్) అనే ప్రభుత్వేతర న్యాయసేవా సంస్థ నొకదాన్ని శాంతి భూషణ్ నెలకొల్పారు. ఆ సంస్థ తరపున ప్రజల సమస్యలు, పాలనా సంబంధిత వివాదాలపై 'ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు' (పిల్స్) వివిధ న్యాయస్థానాలలో దాఖలు చేసి న్యాయవిజయాలను సాధించారు. 2జి స్పెక్ట్రమ్ లైసెన్స్‌ల రద్దు, కేంద్ర విజిలెన్స్ కమిషనర్‌గా పిజె థామస్ నియామకం రద్దు మొదలైనవి ఆయన దాఖలు చేసి, వాదించి, గెలిచిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాలలో ప్రముఖమైనవి. తన కుమారుడు, దేశ వ్యాప్తంగా న్యాయవాదిగా సుప్రసిద్ధుడైన ప్రశాంత్ భూషణ్‌తో కలిసి 'కాంపేన్ ఫర్ జుడీషియల్ అకౌంటబిలిటీ అండ్ జుడీషియల్ రిఫార్మ్' (సిజెఎఆర్) అనే సంస్థ నొకదాన్ని శాంతి భూషణ్ నెలకొల్పారు. భారత న్యాయవ్యవస్థలో జవాబుదారీతనాన్ని పెంపొందించడమే ఆ సంస్థ లక్ష్యం. న్యాయమూర్తుల నియామకాలలో పారదర్శకత పాటించాలని, న్యాయమూర్తుల వృత్తిగత ప్రవర్తనకు సంబంధించి వచ్చే ఆరోపణలపై నిష్పాక్షిక విచారణకు యోగ్యమైన యంత్రాంగం నొకదాన్ని నెలకొల్పాలని, న్యాయమూర్తులుగా నియమితులయినవారు తమ ఆస్తిపాస్తులను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేస్తే ఈ సంస్థ తరపున పలు కేసులు దాఖలు చేసి లక్ష్యసాధనకు ఆయన అవిరామంగా పోరాడారు. 2009లో ఒక వెబ్ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో అప్పటికి రిటైరైన 16 మంది సిజెఐ (భారత ప్రధాన న్యాయమూర్తి)లలో సగం మంది అవినీతిపరులేనని ప్రశాంత్ భూషణ్ ఆరోపించారు. ఇది దేశవ్యాప్తంగా న్యాయవ్యవస్థ వర్గాలలోనూ, ప్రజలలోనూ తీవ్ర సంచలనం సృష్టించింది. కోర్టు ధిక్కారం ఆరోపణతో ప్రశాంత్ భూషణ్ పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఆ కేసు విచారణ సందర్భంగా కుమారుడి ఆరోపణలను సమర్థిస్తూ శాంతి భూషణ్, విశ్రాంత భారత ప్రధాన న్యాయమూర్తుల అవినీతి వివరాలను వెల్లడించే సాక్ష్యాధారాలను ఒక సీల్డ్ కవర్‌లో ఉంచి దేశ సర్వోన్నత న్యాయస్థానానికి సమర్పించారు. 2010లో సమర్పించిన ఆ సీల్డ్ కవర్‌ను సుప్రీంకోర్టు విప్పి చూడడం జరగనే లేదు. అసలు ఆ కేసులో శాంతి భూషణ్ ఒక కక్షిదారు కావడానికి కూడా సుప్రీంకోర్టు అనుమతించనే లేదు. అంతేగాక న్యాయస్థానానికి క్షమాపణ చెప్పడం ద్వారా కేసుకు ముగింపు పలకాలని గౌరవనీయ న్యాయమూర్తులు ఆయనకు సూచించారు. తాను ఎట్టి పరిస్థితులలోనూ క్షమాపణ చెప్పే ప్రసక్తే లేదని శాంతి భూషణ్ నిష్కర్షగా చెప్పారు. 'క్షమాపణ చెప్పను. ఈ వ్యవహారంలో క్షమాపణ చెప్పడమనే ప్రశ్నే లేదు. జైలుకు వెళ్లడానికి నేను సంసిద్ధంగా ఉన్నాను. అత్యున్నత న్యాయవ్యవస్థలో అవినీతి వేళ్లానుకున్నదని నేను దృఢంగా విశ్వసిస్తున్నాను' అని ఆయన వ్యాఖ్యానించారు. గత ఏడాది ఆగస్టులో ప్రశాంత్ భూషణ్ కోర్టు ధిక్కారంపై కేసును సుప్రీంకోర్టు అంతిమంగా మూసివేసింది. 'ఇండియా ఎగెనెస్ట్ కరప్షన్' (ఐఏసీ) కేంద్ర కమిటీలో కూడా శాంతి భూషణ్ కీలక సభ్యుడు. 2012లో ఆవిర్భవించిన ఆమ్ ఆద్మీ పార్టీలో కూడా ఆయన సంస్థాపక సభ్యుడు. అయితే పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌తో విభేదాల కారణంగా 2015లో, ఆయన తన కుమారుడితో సహా ఆప్ నుంచి వైదొలిగారు.



## న్యూ హెూప్ సేవలు ఆదర్శనీయం ప్రభుత్వవిప్ సామి నేని ఉదయభాను



జగ్గయ్యపేట ఫిబ్రవరి 7 ప్రజా పాలన ప్రతినిధి: మండ లపరిధిలో చిల్లకల్లు న్యూ హెూప్ స్కూల్ నందు న్యూ హెూప్ మినిస్ట్రీస్ సంస్థ చిల్లకల్లు వారి ఆధ్వర్యంలో రెండురోజులు పాటు జరిగే ఉచిత మెగా కంటి,దంత మరియు జనరల్ వైద్య శిబిరం అమెరికన్ డాక్టర్లచే శంకర నేత్రాలయం గుంటూరు మరియు మమత మ ల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఖమ్మం వారి సహకారంతో ని ర్వహించే ఉచిత వైద్య శిబిరాన్నిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్ర భుత్వవిప్ నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామి నేని ఉ దయభాను ప్రారంభించారుఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ న్యూ హెూప్ సంస్థ వారు గత 20 సంవత్సరాలుగా ఉచిత వైద్య శిబిరం నిర్వ హించడం అభినందనీయమని సంస్థ ప్రెసిడెంట్ అయి న రెవరెండ్ పాపబతిని ప్రభుదాస్ మరెన్నో సేవలు నిర్వహించాలని అన్నారు,ఈ వైద్య శిబిరాన్ని డాక్టర్ అరున్ లేక్ అమెరికా వారు నిర్వహిస్తు న్నారు,ఇప్పటికే నియోజకవర్గంలోని పలు గ్రామాలలో నిరుపేదల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం ఆదర్శనీయమని అన్నారు,వారి భవిష్యత్తులో మరి న్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించా రు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ త న్నీరు నాగేశ్వరరావు,న్యాయమూర్తులు శోభారాణి,శ్రా వణి, రుత్ ప్రభుదాస్,రెవరెండ్ జయపాల్,మార్కెట్ యార్డ్ చైర్మన్ ముత్తినేని విజయ శేఖర్,ఎంపీపీ మార్కాపుడి గాంధీ,విజయవాడ కనకదుర్గ అమ్మవారి దేవస్థాన క మిటీ సభ్యులు నంబూరి రవి,పట్టణ ఎస్టీ సెల్ అధ్య క్షులు బద్దు నాయక్,అన్నేపాక నరసింహారావు,త ది తర నాయకులు పాల్గొన్నారు.

## "గడపగడపకు -మన ప్రభుత్వం" కార్యక్రమంలో ఎ మ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల ఫిబ్రవరి 7 ప్రజా పాలన ప్రతినిధి: మండ లపరిధిలోని పరిటాల గ్రామంలో గడపగడపకు- మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు డాక్టర్ జగన్ మోహన్ రావు మంగళవారం ఉదయం ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ , ప్రభుత్వం నుండి వారికి అందుతు న్న సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు అనంతరం స్థానిక వాలంటీర్లు- సచివాలయ సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హామీలివ్వటమే కానీ అమలు చేయని ప్రస్తుత రాజ కీయాల్లో ఇదిగో నేను అమలు చేసిన హామీలు అని ప్రజల ముంగిటకు సగర్వంగా వెళ్తున్నామని , ఎన్నిక ల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేసి ప్రజల వద్దకు వెళ్లే దమ్మున్న ప్రభుత్వాన్ని ఇప్పటి వరకు చూసి ఉండరు అని అన్నారు , ఏ ముఖ్య మం త్రి అందించని విధంగా నవరత్నాలతో సీఎం జగన్ మోహన్ రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని , గడపగ డపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన వినతులను ప్రాధాన్యత క్రమంలో ప రి ష్కరిస్తామని తెలిపారుఈ కార్యక్రమంలో గ్రామ స ర్పంచ్ యద్దనపూడి జోష్ణ, మార్కెట్ యార్డ్ మాజీ చై ర్మన్ మార్త రజిని శ్రీనివాస్, నాయకులు చింతా రవీం ద్ర, వేల్పుల రమేష్, మండలం మహిళా సమాఖ్య అ ధ్యక్షురాలు పద్మ, పలువురు వార్డు సభ్యులు పాల్గొ న్నారు.

## మహాలక్ష్మి ఉమెన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్ ట్రైనింగ్



పల్నాడు జిల్లా .నరసరావుపేట. ఫిబ్రవరి 7 (ప్రజా పాలన ప్రతినిధి): మహాలక్ష్మి వుమెన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నరసరావుపేటలోని నాలుగో వార్డ్ పనస తోట ప్రాంతంలో మహిళలకు కుట్టు మిషన్ ట్రైనింగ్ ను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి ఉమెన్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ మల్లెల అనిలా మాట్లాడుతూ మహాలక్ష్మి ఉమెన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళలు చక్కని శిక్షణను పొందుతూ మహిళలు అభివృద్ధి చెందుతున్నారు. మహాలక్ష్మి వుమన్ సొసైటీ అనేకమైనటువంటి వృత్తిరీత్యా కోర్సుల్ని శిక్షణ ఇచ్చుటకు సమస్త ద్వారా మహిళలను ముందుకు తీసుకెళ్ళుటకు సహాయపడుతున్నా మని తెలిపారు. మా సంస్థ ద్వారా నిరుద్యోగ యువతలకు చేతివృత్తుల శిక్షణ ఇస్తూ వారి జీవనోపాధికి మా సొసైటీ ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు మహిళలకు కుట్టి ట్రైనింగ్ ఏ కాకుండా అనేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సొసైటీ డైరెక్టర్ మల్లెల అనిలా తెలిపారు.

# సంస్కరణల సుపరిపాలనతో సకలజనులకు మేలు: అంబటి రాంబాబు



సత్తెనపల్లి: ప్రజాపాలన ప్రతినిధి :విప్లవాత్మకమైన సంస్కరణల సుపరిపాలనలతో సకలజనులకు మేలు జరుగుతోందని, ప్రభుత్వం అందిస్తున్న ఫలాలను భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, క్రియాశీలక కార్యకర్తలదేనిని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ , వైయస్సార్ సిపి గుంటూరు జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. మంగళవారం నియోజకవర్గ కార్యాలయంలో పట్టణ గృహ సారథులు, సచివాలయాల కన్వీనర్ల సమీక్ష -సమావేశంలో ఆయన రాష్ట్ర జలవరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డొక్కా మాట్లాడుతూ కార్యకర్తల కృషి, త్యాగాలతోనే రాజకీయ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ వ్యవస్థలో క్రియాశీలక కార్యకర్తలే కకీలకమన్నారు.మీరు బాధ్యతా యుతంగా పనిచేస్తే జగన్ మోహన రెడ్డి అందిస్తున్న సంక్షేమ సుపరిపాలన పునరావృతం అవుతుందన్నారు. ప్రభుత్వ విధానాలను పార్టీ ఆలోచనలను ప్రజల్లోకి వెళ్లేలా సమిష్టి కృషితో పనిచేయాలని సూచించారు. ముఖ్యమంత్రి జగన్ విద్యా ,వైద్య వ్యవసాయ రంగంలో విప్లమాత్మ మార్పులు తీసుకొచ్చారన్నారు. రాష్ట్రం వ్యవసాయంలో దేశంలో నాలుగో స్థానంలో ఉందని వివరించారు. నియోజకవర్గంలో గత పాలకులు దౌర్జన్యపూరితంగా వ్యవహరించారని , అంబటి రాంబాబు ఆధ్వర్యంలో స్నేహపూర్వక వాతావరణం నెలకొందన్నారు. రాజకీయ వేధింపులు లేకుండా పారదర్శకమైన పాలన అందిస్తున్నారని ఆయన అభినందించారు. రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు మాట్లాడుతూ వాలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్ల వ్యవస్థల ను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రూపొందించారన్నారు. కన్వీనర్లు వాలంటీర్లపై పెత్తనం చేయకుండా గృహ సారథులతో కలిపి పార్టీని బలోపేతం చేయాలని, ప్రభుత్వ పథకాలు క్షేత్ర స్థాయికి అందేలా చూడాల్సిన బాధ్యత మీపైనే ఉందన్నారు. నియోజకవర్గంలోనూ మీరు గర్వంగా చెప్పుకునేలా పరిపాలన అందిస్తున్నామన్నారు. గత పాలకుల్లాగా దౌర్జన్యపూరితంగా వ్యవహరించడం లేదని ఇలాంటి వాస్తవాలు తెలుసుకొని ప్రజలకు తెలియచెప్పాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, వైస్ చైర్మన్ లు షేక్ నాగూర్ మీరాన్ ,రమావతు కోటేశ్వరరావు నాయక్, యువజన నాయకులు కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, పలు గ్రామాల సర్పంచ్ లు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఆర్ టి కేంద్రాలలో ఉచితంగా హెపటైటిస్ బి వైరస్ టీకా



పల్నాడు జిల్లా .నరసరావుపేట. ఫిబ్రవరి 7 (ప్రజా పాలన ప్రతినిధి) హెచ్.ఐ.వి/ హై రిస్క్ గ్రూపుల వారికి ఉచితంగా హెపటైటిస్ బి వ్యాక్సిన్ హెపటైటిస్ బి వైరస్కి టీకా ( వ్యాక్సిన్) ను అన్ని ఎ.ఆర్.టి కేంద్రాల్లో మంగళవారం నుండి ఉచితంగా అందించడం మొదలవుతుంది. హెచ్.ఐ.వి/ హై రిస్క్ గ్రూపుల వారికి హెచ్.ఐ.వి, హెపటైటిస్ బి సోకే అవకాశం ఎక్కువ అని హెపటైటిస్ బి టీకాలు తీసుకోవడం ద్వారా వ్యాధి బారిన పడకుండా రక్షణ పొందవచ్చుని జిల్లా ఎయిడ్స్, లెప్రసీ మరియు టిబీ ఆఫీసర్ డాక్టర్ కె పద్మావతి తెలిపారు. నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్, ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, నేషనల్ హెల్త్ మిషన్, నేషనల్ వైరల్ హెపటైటిస్ కంట్రోల్ ప్రోగ్రామ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్, పెప్ ఫార్ మరియు షేర్ ఇండియా సహకారంతో పల్నాడు జిల్లాలో నరసరావుపేట, చిలకలూరిపేట రెండు ఏఆర్ట్ సెంటర్లలో 8వేల మందికి హెచ్.ఐ.వితో జీవించేవారు, హైరిస్క్ గ్రూపు వారైన సెక్స్ వర్కర్లు, స్వలింగ సంపర్కులు, ట్రాన్స్ జండర్లు మరియు వలస దారులకు ఉచితంగా హెపటైటిస్ బి వ్యాక్సిన్ వేయనున్నట్టు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం నరసరావుపేట ఏరియా హాస్పిటల్ ఎ. ఆర్. టి సెంటర్ నందు హెపటైటిస్ బి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని, నోడల్ ఆఫీసర్ డాక్టర్ కె యస్ దయానిధి, నరసరావుపేట ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ మరియు వైద్య విధాన పరిషత్ పల్నాడు జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ బి వి రంగారావు, జిల్లా ఎయిడ్స్, లెప్రసీ మరియు టిబీ ఆఫీసర్ డాక్టర్ కె పద్మావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా పేషెంట్ల అవగాహన కొరకు పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ మరియు వైద్య విధాన పరిషత్ పల్నాడు జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ బి వి రంగారావు మాట్లాడుతూ హెపటైటిస్ బి ఒక కాలేయ సంబంధిత వ్యాధి అని, హెపటైటిస్ బి సోకిన వ్యక్తి యొక్క రక్తం, వీర్యం మరియు ఇతర శరీర ద్రవాల ద్వారా ఇతరులకు సోకుతుంది అని తెలిపారు. ఇది అసురక్షితమైన లైంగిక సంపర్కం, సూదులు, సిరంజిలు పంచుకోవడం, తల్లి నుండి బిడ్డకు సంక్రమిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ మూడు డోసులు క్రమం తప్పకుండా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేర్ ఇండియా ప్రాజెక్ట్ ఆఫీసర్ కే రత్న కుమార్, హెచ్ ఓ సి ప్రాజెక్ట్ మేనేజర్ హృదయ రాజు ఎ.ఆర్.టి సెంటర్ మరియు స్వచ్చంద సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

## దోమలతో ఇదేం ఖర్మ ప్రజలకు..: తోట సీతారామలక్ష్మి



భీమవరం ఫిబ్రవరి 7 (ప్రజాపాలన ప్రతినిధి) : నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని నరసయ్యఅగ్రహారం 3వ క్లస్టర్ ఇంచార్జ్ పాల శ్రీరామదాన్, యూనిట్ ఇంచార్జ్ ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజుల పర్యవేక్షణలో మంగళవారం ఇదేంకర్మ మనరాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా నరసయ్య అగ్రహారం 4 వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి స్థానికుల సమస్యలను తెలుసుకొని నమోదు చేశారు. ఈసందర్భంగా జిల్లాపార్టీ అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ చెత్తపన్ను వసూలు చేస్తున్న జగన్ ప్రభుత్వం పరిసరాలను, డ్రైనేజీలను పరిశుభ్రపరచకపోవడంవల్ల పగలు రాత్రి తేడా లేకుండా దోమలతో ఇదేంకర్మ అని స్థానికులు వాపోతున్నారని విమర్శించారు. పార్టీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ పేదల ఇంటి కరెంటు మీటర్ రీడింగులు ఎక్కువ వచ్చాయని పెన్షన్లు తీసేయడం దారుణమని తొలగించిన పెన్షన్ దారులకు పెన్షన్ వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ నారా లోకేష్ యువగళం పాదయాత్రకు ప్రజల నుండి పెద్ద ఎత్తున విశేషస్పందన లభిస్తుందనే కారణంతో జగన్ ప్రభుత్వం పాదయాత్రకు అడ్డంకులు సృష్టిస్తుందని ఎన్ని అడ్డంకులు సృష్టించినా నారా లోకేష్ పాదయాత్ర ద్వారా తెలుగుదేశంపార్టీ ప్రభుత్వ అధికారంలోకి రావడం ఖాయంమని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ, డ్వాక్రా సంఘాల రాష్ట్ర ప్రధానకార్యదర్శి మెరగాని నారాయణమ్మ, జిల్లాపార్టీ ఉపాధ్యక్షుడు మామిడిశెట్టి ప్రసాద్, మహిళా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాదాసు కనకదుర్గ, వార్డు కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్య రాజు, తిప్పా బాలముత్యం, నాయకులు సయ్యద్ నసిమా బేగం, ఎండి షబీనా, గంటా త్రిమూర్తులు, కోళ్ల నాగబాబు, కొండ్రు శ్రీనివాస్, మైలాబత్తుల ఐజాక్ బాబు, చల్లబోయిన సుబ్బారావు, చెల్లబోయిన గోవింద్, మద్దుల రాము, చెరుకూరి రామకృష్ణ చౌదరి, ఎండి నౌషాద్, పామర్తి వెంకటరామయ్య, బొక్కా సూరిబాబు, వీరమల్లు సూరిబాబు, మల్లువలస రాము, అంగర వెంకటేశ్వరరావు, మాతా సురేష్ బాబు, మండవల్లి ఈశ్వర్, ములుగుర్తి శివాని, కాసాని రామాంజనేయులు, ఎలమంచిలి శ్రీనివాస్, విన్నకోట వినాయక్, ఐఏఎస్ యాదవ్, పచ్చమట్ల సూర్యనారాయణరాజు, వేమవరపు శ్రీనివాస్, నల్లం గంగాధర్, భూపతిరాజు బుజ్జిరాజు, మరపట్ల శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి వాటర్ ట్యాంకు బోల్తా



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి ఫిబ్రవరి 7 : మండల కేంద్రమైన వీర్లంక పల్లి వద్ద అదుపుతప్పి వాటర్ ట్యాంకు బోల్తా పడింది దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి మండలంలోని గోకవరం కోరుకొండ మధ్య రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయి ఆ పనుల్లో భాగంగా వీర్లంక పల్లి వద్ద రోడ్డు తడపడానికి వచ్చిన వాటర్ ట్యాంకు రోడ్డు తడుపుతుండగా అదుపుతప్పి బోల్తా పడింది ఈ ప్రమాదంలో ఇటువంటి ప్రాణా నష్టం జరగలేదు వాటర్ ట్యాంకును తిరిగి యధాస్థితికి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు

## అభివృద్ధి పనులను పరిశీలించిన చైర్ పర్సన్



నరసాపురం, ఫిబ్రవరి 7 (ప్రజాపాలన ప్రతినిధి) : మునిసిపల్ ఛైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ జయరాజు మంగళవారం మునిసిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. పట్టణంలోని 30 వ వార్డులో నిర్మాణం చేపట్టిన రోడ్లు, కల్వర్టు పనులను పర్యవేక్షించిన మునిసిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ జయరాజు రోడ్లు, కల్వర్టు పనులలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట 30 వ.వార్డు కౌన్సిలర్ అడిదెల విజయశ్యామల శరత్ మునిసిపల్సిబ్బంది,ఇంజినీరింగ్సిబ్బంది,సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్ల అభివృద్ధిపై ఎమ్మెల్యే గ్రంధి సమీక్ష



.మవరం, ఫిబ్రవరి 7 (ప్రజాపాలన ప్రతినిధి) : పట్టణంలో ప్రస్తుతం జరుగుతున్న రోడ్ల అభివృద్ధి పనులపై వర్క్ ఆర్డర్ తీసుకున్న కాంట్రాక్టర్లు ఇంకా చేపట్టలేని పనులపై శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ మున్సిపల్ అధికారులతో మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ప్రస్తుతం భీమవరం పట్టణం జిల్లా కేంద్రం అయిన నేపథ్యంలో పట్టణాన్ని మరిన్ని హంగులతో తీర్చిదిద్దడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తున్నామని అన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు కూడా పరిష్కారం దిశగా ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు చేయడం జరిగిందని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఎంఈ త్రినాథ్, విద్యుత్ శాఖ ఏడి రాజగోపాల్ చౌదరి, టౌన్ ప్లానింగ్ ఏసిపి గౌరు, డిఈ నారాయణరావు, సర్వేయర్ రమాబాయి, పబ్లిక్ హెల్త్ డిఈ విజయ్ లు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతోనే మానసిక ప్రశాంతత.



భీమవరం, ఫిబ్రవరి 7 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రతి ప్రాంతంలోనూ ఆధ్యాత్మికతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని శాసనసభ్యులు గ్రంధిశ్రీనివాస్ అన్నారు. ముఖ్యంగా శ్రీ సీతారామ లక్ష్మణ, ఆంజనేయస్వామి వార్ల ఆలయాల వద్ద శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే, సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే.. అంటూ భక్తులు రామనామం జపిస్తూ తరిస్తూ ఉంటారని ఆయన పేర్కొన్నారు. చినఅమిరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సీతారామాంజనేయ ఆలయ 49వ సప్తాహ ఉత్సవాలు బుధవారం నుండి ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఆలయ కమిటీ మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాసును కలిసి ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు భక్తి భావనతో మెలిగితే శాంతి నెలకొంటుందని ఆ రాముడి ఆశీస్సులు కచ్చితంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వేగేశ్న వర్మ రాజు, బుద్ధ రాజు శ్రీనివాసరాజు, గొట్టుముక్కల మురళీకృష్ణ రాజు, వత్సవాయి నారాయణరాజు, గొట్టుముక్కల విశ్వనాథ రాజు పాల్గొన్నారు.

## తెలుగుకు జీవం పోస్తున్న కవులు, సాహితీవేత్తలు



భీమవరం, ఫిబ్రవరి 7 (ప్రజాపాలన ప్రతినిధి) : కనుమరుగవుతున్న తెలుగుకు కవులు, సాహితీవేత్తలు జీవం పోస్తున్నారని భీమవరం పట్టణానికి చెందిన కవి, రచయిత, పాత్రికేయులు గండి సుధాకర్ అన్నారు. ఆయన రాసిన సంధ్యా కాంతులు అనే నానీలు మంగళవారం విద్యాశాఖ అధికారి ఆర్. వి. రమణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కవులు పాల్గొని ఆయన రాసిన సంధ్యాకాంతులు పుస్తకం పై తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ సందర్భంగా రచయిత గండి సుధాకర్ మాట్లాడుతూ ఆధునిక సమాజంలో పెరుగుతున్న అవసరాల దృష్ట్యా మాధ్యమాలు సెల్ ఫోన్, ఫేస్ బుక్కులలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పూర్తిగా సమయాన్ని గడిపేస్తూ పూర్తిగా తెలుగును విస్మరిస్తున్నారని ఈ దశ పూర్తిగా క్షీణించక ముందే తెలుగు కవులను, తెలుగు సాహితీ వేత్తలను గౌరవించి, తెలుగు భాషకు పూర్వవైభవం తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. దాయిని చంద్రాజీ సభాధ్యక్షులుగా జరిగిన ఈ కార్యక్రమానికి సర్వోదయ మండలి జిల్లా కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు, త్సవటపల్లి సాయి వెంకన్నబాబు, ప్రముఖ అడ్వకేట్ మరియు కవి పుచ్చకాయల బ్రహ్మాజీరావు, పనసకర్ల ప్రసాద్ తదితరులు పుస్తకంపై సభలో సమీక్ష నిర్వహించారు.

# దేశ ప్రజలను వంచించిన కేంద్ర బడ్జెట్..

**కార్పొరేట్లకు అనుకూలంగా కేంద్ర బడ్జెట్...**

**గ్రీన్ రివల్యేషన్ కు సున్నా బడ్జెట్ దుర్మార్గం..**

**సిపిఎం పల్నాడు జిల్లా కమిటీ సమావేశంలో రాష్ట్ర నాయకులు బాబురావు.. కృష్ణయ్య..**



నరసరావుపేట. ఫిబ్రవరి 7 (ప్రజాపాలన ప్రతినిధి): కార్పొరేట్లకు అనుకూలంగా ఉన్న కేంద్ర బడ్జెట్ తీరు మార్చాలని సిపిఎం వామపక్షాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఈనెల 22 నుండి 28 వరకు ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు పిలుపునిచ్చారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ ప్రజలను పూర్తిగా విచించిందని మోడీ కార్పొరేట్లకు దాసోహం అంటున్నారని దేశాన్ని ప్రజలను మోసం చేసి వ్యాపారం చేసినట్లుగా అదాని బండారం బట్టబయలయిందని అయినప్పటికీ ప్రధాని మోడీ వైఖరి కార్పొరేట్లకు వత్తాసు పలుకుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు అన్నారు. సోమవారం స్థానిక పల్నాడు విజ్ఞాన కేంద్రంలో జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ ఆంజనేయ నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ నిధులు లేవంటూ బడ్జెట్ లో కేటాయింపులలో కోతలు పెట్టిన మోడీ బడా కార్పొరేట్లుగా ఉన్న 100 కుటుంబాలకు వచ్చే ఆదాయంలో 1 శాతం పన్నులు విధించినా దేశంలో అన్ని రంగాలకు కేటాయింపులు పెంచవచ్చన్నారు. మోడీ సంపన్నులపై ఒక శాతం పన్నులు పెంచడానికి ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. వంటగ్యాస్, ఎరువులు, పెట్రోలియం, ఆహార ఉత్పత్తులలో రాయితీని ఎత్తేసిందని రాబోయే రోజుల్లో ధరలు ఇంకా పెరుగుతాయన్నారు. సామాన్య మధ్య తరగతి ప్రజలు పెరిగిన ధరలతో సతమతం అవుతున్నారన్నారు. పట్టణాలలో ఉపాధి హామీ వథకాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తుంటే గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు కోత పెట్టడం దుర్మార్గమన్నారు. మాటల గారడీతో మోడీ ఆంధ్ర రాష్ట్రాన్ని మరోసారి మోసం చేశారని బడ్జెట్లో ఎక్కడ ఆంధ్రప్రదేశ్ పేరు కూడా ఉచ్చరించకుండా ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టారంటే ఆంధ్ర రాష్ట్రంపై మోడీకి ఉన్న ప్రేమ తేటతెల్లమయిందన్నారు. రాజధాని అమరావతికి తమ మద్దతు తెలిపిన మోడీ అమరావతికి బడ్జెట్లో నిధులు కేటాయించలేదని అమరావతి రైల్వే ప్రాజెక్ట్ కు నిధులు కోత పెట్టారని విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ఉద్యమం చేస్తుంటే స్టీల్ ప్లాంట్ కు ప్రభుత్వ కేటాయింపులు తగ్గించారని మళ్లీ ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేసి ఆదాయం గడించాలన్న దారిలోనే ఉందన్నారు. పోలవరానికి నిధులు ఇవ్వకుండా కర్ణాటకలో ఎన్నికలు ఉన్న నేపథ్యంలో అప్పర్ భద్ర ప్రాజెక్టుకు రూ 5300 కోట్ల నిధులు కేటాయించారన్నారు. ఈ సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య, సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రాధాకృష్ణ, ఏపూరి గోపాలరావు , అనుముల లక్ష్మీశ్వరరెడ్డి, జి రవిబాబు, జిల్లా కమిటీ సభ్యులు డి శివ కుమారి, డి విమల,కె. హనుమంత్ రెడ్డి, పి మహేష్, గుంటుపల్లి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఉన్నతి సీఎం వైఎస్ జగన్ తోనే సాధ్యం:

## రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు

**58 వ డివిజన్ 241 వ వార్డు సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం**



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : పేద ప్రజలందరూ ఆర్థికంగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆకాంక్ష అని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 58 వ డివిజన్ 241 వ వార్డు సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం ఉత్సాహపూరిత వాతావరణంలో సాగింది. నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, అధికారులతో కలిసి ఇందిరానాయక్ నగర్ లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. తొలుత స్థానిక అయ్యప్ప స్వామి వారి ఆలయంలో పూజలు నిర్వహించి పాదయాత్ర ప్రారంభించారు. 184 గడపలను సందర్శించి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంతకం చేసిన కరపత్రాలను అందజేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని సీఎం వైఎస్ జగన్ అమలు చేశారని మల్లాది విష్ణు పేర్కొన్నారు. ఇవాళ ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లి చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని వివరిస్తున్నామంటే దానికి కారణం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సుపరిపాలనే అని చెప్పారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి గ్రీవెన్స్ స్వీకరించారు. ప్రజల అవసరాల దృష్ట్యా కొత్తగా ఏర్పడుతున్న కాలనీలలో రోడ్లు, యూజీడీ నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయవలసిందిగా ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అలాగే అవసరమైన చోట కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని విద్యుత్ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో డీఈలు గురునాథం, రామకృష్ణ, ఏఎంఓహెచ్ రామకోటేశ్వరరావు, సీడీఓ జగదీశ్వరి, నాయకులు అవుతు శ్రీనివాసరెడ్డి, బసివిరెడ్డి, వసంత్ కుమార్, తోపుల వరలక్ష్మి, భోగాది మురళి, జాన్ బాబు, వరప్రసాద్, జలీల్ ఖాన్, ఇర్ఫాన్, ఇతర నాయకులు, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయం కన్వీనర్లకు గృహ సారధులకు అవగాహన సదస్సు



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి ఫిబ్రవరి 7:ప్రజలకు మరింతగా సంక్షేమ పథకాలు అందేలా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రణాళిక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు అన్నారు. మంగళవారము మండల కేంద్రమైన గోకవరం గ్రామంలో సూర్య కళ్యాణ మండపం నందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండలం గ్రామ సచివాలయాలు కన్వీనర్లు గృహ సారథులు గ్రామ వాలంటీలకు మండల గ్రామ సచివాలయాలు కన్వీనర్ దాసరి రమేష్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు పాల్గొని ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో కన్వీనర్లు గృహ సారథులు పార్టీకి వెన్నుముక లా ఉంటూ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని తెలిపారు ఆయా గ్రామాలలో ఉండే ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలను సమన్వయంతో కన్వీనర్లు గ్రహసారథులు పనిచేయాలని ప్రతి కుటుంబాన్ని కలిసి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలును వివరిస్తూ ఆ కుటుంబంలో ఏ ఏ పథకాలు రావాల్సి వుందో అందే విధంగా గ్రామ వలేంటీర్లుతో కన్వీనర్లు గృహ సారథులు పనిచేయాలని తెలిపారు అనంతరం జగ్గంపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒమ్మి రఘురామ్ కన్వీనర్లు గృహ సారథులు పాటించవలసిన విధివిధానాలు వాటి బాధ్యతల పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర్ శ్రీవల్లి వీరబాబు వైస్ ఎంపీపీ మడకి మైనర్ బాబు మండల కన్వీనర్ పాటి రాంబాబు చింతల అనీలు .ప్రజా ప్రతినిధులు గృహ సారులు వలేంటీర్లు పాల్గొన్నారు

## మొగల్తూరులో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి



మొగల్తూరు, ఫిబ్రవరి 7 (ప్రజాపాలన ప్రతినిధి) :వైసిపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మంగళవారం మొగల్తూరులోని వెలిది వారి వీధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ చైర్మన్, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు ఎంఎ షరీఫ్, నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజులు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎంఎ షరీఫ్, పొత్తూరి రామరాజు లు మాట్లాడుతూ గత మూడున్నర ఏళ్లుగా రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం నిత్యవసర ధరలు, పన్నులు, విద్యుత్ ఛార్జీలు, మద్యం ధరలను విపరీతంగా పెంచి ప్రజలపై పెను భారం మోపాలని విమర్శించారు. మోయలేని ఆర్థిక భారంతో పేద, మధ్య తరగతి కుటుంబాల జీవితాలు దుర్భరంగా మారాయని వారు ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రానికి తిరిగి మంచి రోజులు రావాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని దీనికి ప్రజలందరి సహకారం కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మొగల్తూరు మండల తెదేపా అధ్యక్షుడు గుబ్బల నాగరాజు, జక్కం శ్రీమన్నారాయణ, బస్వాని ఏడుకొండలు, కలిదిండి కుమార్ బాబు, బళ్ళ శ్రీను, పాల రాంబాబు, పాల గోపాలం, వెలిది ముక్తేశ్వరరావు, పొనపల్లి శివ, పంపన భగవాన్, భోగరాజు, పెచ్చెట్టి నాగేశ్వరరావు, మామిడిశెట్టి, సత్యనారాయణ, డి.ఎస్, దంపనబోయిన సత్యనారాయణ, పలువురు నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## నేను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాను జగన్ తోనే ఉంటాను

**నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు**



పల్నాడు జిల్లా .నరసరావుపేట .ఫిబ్రవరి 7 (ప్రజాపాలన ప్రతినిధి)నేను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని జగన్ తోనే నడుస్తానని పార్టీ మారే ప్రసక్తే లేదని నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు స్పష్టం చేశారు. మంగళవారం ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ చంద్రబాబును కలిసానని.. పార్టీ మారుతారని చెప్పటం అనేవి పూర్తిగా అవాస్తవాల ని ,నేను వైస్సార్సీపీ, జగనన్న తోనే ఉన్నాను అని అన్నారు.మీడియా వాళ్ళు అసత్య ప్రచారాలు చేయటం వల్ల.. ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, మీడియా వాళ్ళకి అందరికీ కూడా టైమ్ వేస్ట్.మీడియా వాళ్లు ప్రశ్నించాలి.... రాష్ట్రానికి రావాల్సిన అంశాలపైనో, అభివృద్ధి విషయాలపైన మమ్మల్ని ప్రశ్నించాలి..అంతేగానీ అసత్య ప్రచారాలతో సమయం వృధా చేయకూడదని అన్నారు.ఆ ఫోటోల్లో లేరు.. వీడియోల్లో లేరు అంటూ హడావుడి చేస్తే ఎం వస్తుంది. ఫోటోలతోనో, వీడియోలతోనో సోషల్ మీడియాల్లో ప్రచారం చేసుకుంటే ఎం వస్తుంది.ప్రచారం కోసం నేను.. ఎంపీ కాలేదు.. ప్రజలకు మేలు చేయటానికి ఎంపీ అయ్యాను.మీడియా ప్రచారాలు ప్రజలు నమ్మొద్దు అని నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు తెలిపారు.

## శాటిలైట్ సిటీలో కూల్చిన ప్రదేశంలోనే చర్చి నిర్మించాలి



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: శాటిలైట్ సిటీలోని థియోస్ పెంత్ కోస్తు చర్చిని కూల్చిన స్థలంలోనే నిర్మించాలని క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు బిషప్ జోసెఫ్ డానియల్ అల్టిమేటం జారీ చేశారు. శాటిలైట్ సిటీ లో ఎన్నో ఏళ్లుగా ఉన్న ఈ చర్చిని కూల్చివేసిన అధికారులు అక్కడ ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్న సంగతి తెలిసిందే. మూడు నెలలుగా నలుగుతున్న ఈ వివాదం ఇప్పుడు రాష్ట్ర స్థాయిలో చర్చనీయాంశమైంది.దీంతో గుంటూరు నుంచి ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన క్రైస్తవ పెద్దలు విశ్వాసులతో కలిసి సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు రెవెన్యూ అధికారులతో చర్చలు జరిపారు. సమస్య ఒక కొలిక్కి రాకపోవడంతో కొందరు ఆర్ ఐ.మీద దాడి చేశారు.పోలీసులు జోక్యం చేసుకుని ఇరువురిపై కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా జోసెఫ్ డానియల్ మీడియాతో మాట్లాడుతూ మద్దాల మేరీ నిర్వహిస్తున్న ఈచర్చిలో విశ్వాసులంతా ఏళ్ళ తరబడి ప్రార్ధనలు నిర్వహించుకుంటున్నారని,వారి మత విశ్వాసాలను,మనో భావాలను దెబ్బ తీసే విధంగా చర్చిని కూల్చివేయడం సమంజసం కాదన్నారు.ఇతర మతస్తులకు లేని రూల్స్ చర్చికి ఎందుకని ప్రశ్నించారు.పైగా చర్చి కూల్చివేత కేసు హైకోర్టు లో ఉందని ఈ సమయంలో అధికారులు కళాశాల నిర్మించాలని హడావిడి ఋుూందుకూ చేస్తున్నారని ప్రశ్నించారు.చర్చి కూల్చి వేసిన అంశాన్ని మైనారిటీ కమిషన్, ఎస్సీ కమీషన్,మానవ హక్కుల కమిషన్ దృష్టికి తీసుకు వెళ్ళామన్నారు.చర్చి అక్కడే నిర్మించాలని డిమాండ్ చేస్తూ వచ్చే వారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లోను నిరసన ర్యాలీలు నిర్వహించాలని క్రిస్టియన్ జేఏసీ నిర్ణయించిందని డానియల్ చెప్పారు.కార్యక్రమంలో చర్చి నిర్వాహకురాలు మద్దాల మేరీ,హెచ్.ఆర్.సి.ఎ. రాష్ట్ర అధ్యక్షుడు బిషప్ జాన్ బొంకే డేవిడ్ ధోనీ, సాల్మన్,రెవ టి.ఆనంద్ కుమార్,పులి సాల్మన్,రెవ.రాజకుమార్,పాస్టర్ పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## అనుశ్రీ సమక్షంలో 10 వార్డ్ నుంచి జనసేన పార్టీలోకి భారీ సంఖ్యలో చేరికలు



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: రాజమండ్రి పదవ (10)వార్డు జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇంచార్జెస్ అనుశ్రీ సత్యనారాయణ ఆధ్వర్యంలో చందర్రావు మరియు సూరిబాబు ఫ్రెండ్ సర్కిల్ నుంచి సుమారు 200 మంది జనసేన పార్టీలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిఎసి మెంబర్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు శ్రీ కందుల దుర్గేష్ ఉత్తరాంధ్ర జనసేన నాయకులు ముక్క శ్రీనివాస్ రావు మరియు సిటీ అధ్యక్షులు వై శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అనుశ్రీ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు నచ్చి పార్టీలో జాయిన్ అవుతున్న సభ్యులందరికీ ముఖ్యంగా మహిళలు జాయిన్ అవ్వడం మరింత ఆనందంగా ఉందని పార్టీని మరింత బలోపేతం చేసి ముందుకు సాగాలని యువత మొత్తం జనసేన పార్టీ వైపే చూసిందని రానున్న రోజుల్లో వైసిపి ప్రభుత్వానికి ప్రజలందరూ గట్టిగా బుద్ధి చెప్తారని పేర్కొన్నారు పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే జనసేన కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అందంగా ఉంటుందని గంట స్పదంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నగర కమిటీ సభ్యులు జనసేన నాయకులు వీర మహిళలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## చంద్రబాబు పర్యటనను పరిశీలించిన రాష్ట్ర తెదేపా రూట్ కోఆర్డినేటర్స్ గంటా గౌతమ్



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి ఫిబ్రవరి 7: ఈనెల 15, 16,17 తేదీల్లో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పర్యటన ఖరారు అయిన విషయం విధితమే మంగళవారం చంద్రబాబు స్టేట్ టూర్ కోఆర్డినేటర్స్ గంటా గౌతమ్, పరచూరి కృష్ణ, రవి యాదవ్, టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ తో కలిసి చంద్రబాబు రూట్ పరిశీలించారు. మధురపూడి విమానాశ్రయం నుండి గుమ్మల దొడ్డి చేరుకుని స్టార్టింగ్ పాయింట్ పరిశీలించారు. అనంతరం గోకవరం రాజపూడి జగ్గంపేట తదితర ప్రదేశాలను వారు పరిశీలించి 15వ తేదీ రాత్రి చంద్రబాబు విడిది చేసే జ్యోతుల నవీన్ క్యాంప్ ఆఫీస్ ని కూడా వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా పర్యటన ఫిబ్రవరి 15, 16 ,17 తేదీల్లో చంద్రబాబు పర్యటన ఖరారు అయిన నేపథ్యంలో రూట్ పరిశీలిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు మంగ రౌతు రామకృష్ణ, ఉంగరాల రాము, జిల్లా తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ ఉండవిల్లి వీర్రాజు, పాలూరి బోసు బాబు, బత్తుల సత్తిబాబు, కోట సత్యవతి సూరిబాబు, ఈది అశోక్ గుణిపే భరత్, ఉంగరాల గణేష్, సలాపు నలమహారాజు బి.ఎస్ బాబు, గుండా శివప్రసాద్, పిల్ల అర్జున సారది, మింది నరేంద్ర, వేగి సత్తిబాబు, చింతల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తిచేయాలి: రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు

**నగర డిప్యూటీ మేయర్‌తో కలిసి అభివృద్ధి పనుల పర్యవేక్షణ**



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : నాణ్యతా ప్రమాణాలతో రోడ్డు పనులను నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 58 వ డివిజన్ తోటవారి వీధిలో రూ. కోటి వ్యయంతో చేపట్టిన 14 బీటీ రోడ్ల నిర్మాణ పనులను నగర మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డితో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం చేసిన తప్పిదాలకు ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో రోడ్ల అభివృద్ధి, మరమ్మతులను ఈ ప్రభుత్వం బాధ్యతను తీసుకుందని మల్లాది విష్ణు అన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నట్లు వెల్లడించారు. పనుల్లో జాప్యం జరగకుండా త్వరితంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రాంత అభివృద్ధి పట్ల ఎమ్మెల్యే మల్లాది విష్ణు చూపుతున్న చొరవకు గానూ పలువురు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సహకారంతోనే సెంట్రల్ ప్రాంత అభివృద్ధి సాధ్యపడిందని ఈ సందర్భంగా మల్లాది విష్ణు స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వెంట నాయకులు అవుతు శ్రీనివాసరెడ్డి, సచివాలయ సిబ్బంది, స్థానికులు ఉన్నారు.

## జగన్ మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన నాయి బ్రాహ్మణలు



జి. కొండూరు: ఫి బ్రవరి 07:(ప్రజాపాలన న్యూస్): విజయవాడ గుణదలలోని రాష్ట్ర కార్యాలయం వద్ద రాష్ట్ర సంఘ నాయి బ్రాహ్మణులు మంగళవారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగానే నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు,డైరెక్టర్ మల్కాపురం కనకారావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగానే మల్కాపురం కనకరావు మాట్లాడుతూ,హిందూ దేవాలయాల పాలకమండలిలో నాయీ బ్రాహ్మణులకు బోర్డు మెంబర్లుగా శాశ్వత అవకాశం కల్పించినందుకు జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. అలాగే జగనన్న చేదోడు,కుల దూషణ జీవో నెంబర్ 50, అలాగే 150 యూనిట్ల ఉచిత విద్యుత్,నేడు దేవాలయాల పాలకమండలిలో శాశ్వత సభ్యత్వం కల్పించినందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. 2024 ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేటందుకు రాష్ట్రం మొత్తం పర్యటిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సంఘ నాయకులు ధన్వంతరి,బి సి నాయకులు శ్రీనివాసరావు,కేశ ఖండన జెఎసి అధ్యక్షులు రామదాసు,వారి సభ్యులు,యువజన విభాగం అధ్యక్షులు కిరణ్,గుంటూరు జిల్లా అధ్యక్షుడు సురేష్,వృత్తి దారుల కన్వీనర్ గణపతి, ఆర్ బ్రహ్మేశ్వరరావు,సుధాకర్,యన్ టి ఆర్ జిల్లా అధ్యక్షులు రాంప్రసాద్,మరియు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## "స్పర్స్" లెప్రసీ అవగాహన ప్రచారం - 2023



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి ఫిబ్రవరి 7 :ఆనందపురం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకను దేశమంతా ఒక పండుగలా నిర్వహించుకుంటున్న ఈ తరుణములో విశాఖపట్నం జిల్లాను కుష్ఠు వ్యాధి నుంచి విముక్తి చేయడానికి ఏర్పాటు చేసిన ప్రతిజ్ఞ కార్యక్రమంలో డాక్టర్ కె శైలజ, డాక్టర్ సహనాజ్ , ఆశా కార్యకర్తలు, ఎ ఎన్ ఎమ్ లు, మిడ్ లెవెల్ హెల్త్ వారు మరియు సూపర్వైజర్స్ అందరూ కలిసి పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఫిబ్రవరి 7 (ప్రజాపాలన ప్రతినిధి.) : పల్నాడు జిల్లాలో తొలిసారిగా గ్రామ సచివాలయం లో ఉద్యోగిగా విధుల్లో ఉంటూ ఆకస్మికంగా చనిపోయిన ఉద్యోగి (భార్య)ఖరిష్మా కు సచివాలయం లో ఉద్యోగం కేటాయించి జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి మానవత్వాన్ని చాటుకున్నారు. బెల్లంకొండ మండలం వన్నాయపాలెం గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ గా షేక్.సద్దాం హుస్సేన్ గత ఏడాది 2022 జనవరి 9 న చనిపోయాడు. అదే ఏడాది జూలై లో పల్నాడు జిల్లా కలెక్టరేట్ లో సద్దాం హుస్సేన్ భార్య కారుణ్య నియామకం ద్వారా తనకు సచివాలయంలో ఉద్యోగం ఇప్పించాలని దరఖాస్తు చేసుకున్నారు. మన పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి డిసెంబరు నెలలో బాధితురాలికి మాచర్ల మండలం రాయవరం గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ గా ఉద్యోగం ఇచ్చారు. దీనికి సంబంధించిన నియామక పత్రాన్ని సోమవారం సాయంత్రం ఎస్,ఆర్.శంకరన్ వీడియో కాన్ఫరెన్సు హాల్ లో బాధితురాలు ఖరిష్మా కి జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అందజేశారు.

## ఐవోసీఎల్ తో స్విమ్స్ అవగాహన ఒప్పందం

విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : సామాజిక బాధ్యత కలిగిన సంస్థగా ఇండియన్ ఆయిల్, తాము అత్యంత జాగ్రత్తగా తీర్చిదిద్దిన సామాజిక బాధ్యత కార్యక్రమాల ద్వారా సమాజ అభివృద్ధికి అశేషంగా కృషి చేస్తుంది. తమ సామాజిక నిర్వహణ కార్యక్రమాలు మరియు సీఎస్ఆర్ కార్యక్రమాలలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)కి చెందిన టెరిషియరీ రిఫరల్ కేంద్రం, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న రోగులు సేవలనందిస్తున్న శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్విమ్స్)తో ఓ అవగాహన ఒప్పందం చేసుకుంది. దీనిలో భాగంగా తమ సీఎస్ఆర్ కార్యక్రమాల కింద వైద్య పరికరాలను అందించనుంది. ఈ ఒప్పందంపై సంతకాలను టీటీడీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సమక్షంలో ఐవోసీఎల్ తెలంగాణ, ఏపీ స్టేట్ హెడ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బీ అనిల్‌కుమార్, స్విమ్స్ మెడికల్ సూపరింటిండెంట్ డాక్టర్ ఆర్ రామ్ సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి, ఇండియన్ ఆయిల్ మార్కెటింగ్ డైరెక్టర్ వి సతీష్ కుమార్, ఎంపీ ఎం గురుమూర్తి, ఇండియన్ ఆయిల్ ఇండిపెండెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ దత్తాత్రేయరావు పాల్గొన్నారు.

# రూ.30 లక్షలు చోరీ చేసిన ఇరువురి అరెస్టు



రాజమహేంద్రవరం, ప్రజాపాలన ప్రతినిధి: గత నెల 13 వ తేదీ మధ్యాహ్నం సుమారు 1 గంట సమయంలో బిక్కావోలుకు చెందిన అంబటి సత్య శ్రీనివాస రెడ్డి అనే వ్యక్తి ఒంటరిగా మోటార్ సైకిల్ పై బ్యాంకు నుండి డ్రా చేసిన 30,00,000 రూపాయలు నగదు తీసుకుని వెళుతుండగా ధవళేశ్వరం హైస్కూల్ సమీపంలో సుమారు 1.15 గ%శీ%టల సమయంలో ఇద్దరు వ్యక్తులు యూనికార్న్ బ్లాక్ కలర్ మోటార్ సైకిల్ పై వచ్చి అతని మోటార్ సైకిల్ ని అడ్డగించి, తాము ఐడి పార్టీ పోలీసులమని బలవంతంగా అతని బ్యాగ్ తెరిచి చూసి ఇంత డబ్బు ఎవరిది, ఎక్కడిది దీనికి లెక్క ఉందా? అని ఆతనిని బెదిరించారు. అతను ఈ డబ్బు మా ఓనర్ సత్తిరెడ్డికి చెందిన రైస్ మిల్ కు సంబంధించిన డబ్బు అని బ్యాంకు నుండి డ్రా చేసుకుని వస్తున్నానని మొత్తం .30,00,000 రూపాయలు అని చెప్పి, తన ఓనర్ కి ఫోన్ చేయుచుండగా అతని వద్దనుండి సెల్ ఫోన్ బలవంతంగా లాక్కొని ముందు స్టేషన్ కి పదా అక్కడ సీఐ మాట్లాడుతారు అని చెప్పాడు. ఒక వ్యక్తి అతని మోటార్ సైకిల్ పై ఎక్కి వెళ్ళమని బెదిరించి, మరొక వ్యక్తి మోటార్ సైకిల్ తో వెనుక ఫాలో అవుతూ వేమగిరి వైపు నుండి ఆతనిని బొమ్మూరు సిఐడి ఆఫీస్ కు పదా అని తీసుకుని వెళ్లి సిఐడి ఆఫీస్ దగ్గరకు వచ్చు సరికి సీఐ ఆఫీస్ లో లేరు, రాజానగరం దగ్గర ఉన్నారు. అక్కడకు వెళ్దామని ఆతనిని తీసుకుని వెళ్ళుచు రాజానగరం వెళ్ళాడు. అక్కడ నుండి సిఐ గ ముందు గెస్ట్ హౌస్ లో ఉన్నారు ముందుకు పొమ్మని తీసుకుని వెళుచు మురారి ఊరు వచ్చేసరికి అతను తన బండిని రోడ్ ప్రక్కకు ఆపగా, ఏంట్రా ఎగస్ట్రాలు చేస్తున్నావు అని చెప్పి అతని చెంప పై కొట్టి అతని మోటార్ సైకిల్ ను రోడ్ సైడ్ పార్క్ చేయించి, వారు వేసుకుని వచ్చిన యూనికార్న్ మోటార్ సైకిల్ పై ఆతనిని బలవంతంగా మధ్యలో కూర్చోబెట్టుకుని మురారి చివర పోలవరం కాలువ వద్దకు మట్టి రోడ్ నుండి లోపలకు తీసుకుని వెళ్లి అక్కడ మోటార్ సైకిల్ ఆపి అతని దగ్గర ఉన్న కాష్ బ్యాగ్ ను లాక్కొని అతనిని తుప్పల్లోకి తోసి మోటార్ సైకిల్ పై అక్కడ నుండి పారిపోయారు. ఈ పిర్యాదు పై గండేపల్లి పోలీస్ స్టేషన్ లో 'జీరో' ఎఫ్ఐఆర్ నమోదు చేసి తర్వాత సదరు కేసును ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ కు ట్రాన్స్ఫర్ చేయగా ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కే.మంగాదేవి కేసు దర్యాప్తు చేపట్టారు. అనంతరం ఇంచార్జ్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సి.హెచ్. సుదీర్ కుమార్ రెడ్డి ఆదేశాల ప్రకారం అడిషనల్ యస్.పి (క్రైమ్స్) జి. వెంకటేశ్వర రావు, సౌత్ జోన్ డి.యస్.పి శ్రీలత, డి.యస్.పి క్రైమ్స్ ఎం.జె.వి.భాస్కరరావు పర్యవేక్షణలో కేసు దర్యాప్తు ప్రారంభించి ముద్దాయిలను ఈనెల 6న అరెస్టు చేశారు. పంగిడి వెళ్లి, ముద్దాయి దొంగ శ్రీనును చాకచక్యంగా పట్టుకొని అతని వద్ద నుండి రూ..12,00,000 మధ్యవర్తుల సమక్షంలో సీజ్ చేశారు. అతను చెప్పిన సమాచారం ప్రకారం ఇంకొక ముద్దాయి అయిన దేనబోయిన సతీష్ కమార్ ను అరెస్టు చేసి అతని వద్దనుండి 14,05,300 రూపాయల నగదు, యూనికార్న్ మోటార్ సైకిల్, ఒక సెల్ ఫోన్ ను రికవరి చేశారు.. ఇద్దరు ముద్దయిల వద్ద నుండి మొత్తం. 26,05,300 రూపాయలు నగదు, ఒక మోటార్ సైకిల్, 3 సెల్ ఫోన్ లను రికవరీ చేశారు. జిల్లా ఇంచార్జ్ యస్.పి సి.హెచ్ సుదీర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అడిషనల్ యస్.పి (క్రైమ్స్) జి. వెంకటేశ్వర రావు ఆధ్వర్యములో, డి.యస్.పి సౌత్ జోన్ ఎం.శ్రీలత ,డి.యస్.పి క్రైమ్స్ ఎం.జె.వి.భాస్కరరావు, డి.యస్.పి క్రైమ్స్ గురునాధ్ బాబు పర్యవేక్షణలో, ధవళేశ్వరం ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కే. మంగాదేవి, సిబ్బంది , క్రైమ్స్ ఇన్స్పెక్టర్ ఎం.కృపానందం, పి.వి. త్రినాధ్, క్రైమ్స్,ఎస్.ఐలు ఎం.డి.యస్. షరీఫ్, బి.యస్. దుర్గాప్రసాద్, ఆదినారాయణ సిబ్బంది కృష్ణ, రమణ, ప్రసాద్, రమేష్, రవి రాజమహేంద్రవరం ఐటి కోర్ టీమ్ అంతా ముద్దాయిలను పట్టుకోవటానికి ఎంతో చాకచక్యంగా వ్యవహరించి అరెస్టుకు సహకరించిన అందరిని యస్. పి. అభినందించారు. ఈ కేసు దర్యాప్తు లో విశేషమైన ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసి, నగదు బహుమతులకి సిఫార్సు చేశారు.

## విస్సన్నపేట మేజర్ పంచాయితీలో కానరాని క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం

ప్రజాపాలన, విస్సన్నపేట ప్రతినిధి :తిరువూరు నియోజకవర్గ పరిధిలోని విస్సన్నపేట మేజర్‌పంచాయితీలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం కానరావటంలేదు. ప్రధాన రహదారుల్లో సైతం ఎక్కడి చెత్త అక్కడే ఉంటుంది. ప్రభుత్వ ఆఫీసులైన ఎమ్మార్వో, ఎమ్డీవో, ఎం.ఇ.వో, గృహనిర్మాణ శాఖ, ఎన్.ఆర్.జి.ఎస్‌లు ఉన్నప్పటికీ పరిశుభ్రత కానరావటం లేదు. పాడైపోయిన ద్విచక్రవాహనాలకు నిలయంగా మండల పరిషత్ కార్యాలయం కనిపిస్తుంది. ఈ ప్రాంతాన్ని కనీసం రెండు రోజులకు ఒక్కసారి అయినా పరిశుభ్రం చేసిన దాఖలాలు కానరావటంలేదు. ప్రతి రోజూ ఆఫీసుకు వస్తున్న సమయంలో అపరిశుభ్రత వాతావరణం కనబడినప్పటికీ అధికారులు పట్టించుకోవటం లేదు. విస్సన్నపేటలో ప్రధాన సెంటర్‌గా ఉన్న అంబేద్కర్ సెంటర్‌లో రిటైనింగ్ వాల్‌పై ఫెన్సింగ్ ఊడిపోయి నెలలు గడుస్తున్న దానిని పట్టించుకున్న దాఖలాలు లేవు. ఎప్పుడో నిర్మించిన మండల పరిషత్ కార్యాలయం శిధిలావస్థకు చేరటంతో త్వరగా కూల్చివేసి కొత్త బిల్డింగ్ నిర్మాణం చేయాలని పలువురు కోరుతున్నారు. పరిశుభ్రత గురించి ఎన్ని సార్లు అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవు. తిరువూరు, నూజివీడు, చాట్రాయి, రెడ్డిగూడెం, ఎ.కొండూరు వంటి ప్రధాన ప్రాంతాలకు విస్సన్నపేట ప్రధాన సెంటర్‌గా ఉండటంతో ఎక్కువ మంది ఉద్యోగులు, విద్యార్థులు ఇక్కడ నివాసం ఉంటున్నారు. అపరిశుభ్రత వాతావరణంల వలన దోమల పెరిగి జ్వరాల బారిన పడే అవకాశం ఉంది. పరిశుభ్రత గురించి ఎన్ని సార్లు అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ అదోగో చేస్తాం... ఇదిగో చేస్తాం అంటున్నారే తప్ప పట్టించుకోవటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఎన్.టి.ఆర్ కలెక్టర్ తక్షణం స్పందించి క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంకు ప్రత్యేక నిధులు కేటాయించి తగిన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## జనన, మరణాలు, వివాహలు నమోదు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించిన.. సీనియర్ సివిల్ జడ్జ్ కె. ప్రత్యూష్ కుమారి..



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి:జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, రాజమహేంద్రవరం నందు జనన, మరణాలు మరియు వివాహలు నమోదు ధృవీకరణ ప్రాముఖ్యత న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కె. ప్రత్యూష్ కుమారి జనన, మరణాల నమోదు చట్టం, 1969 లోని వివిధ అంశాలను వివరించారు. తగు సమయంలో నమోదు చేసుకుని సదరు ధృవీకరణ పత్రాలను పొందడం వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయన్నారు. జనన ధృవీకరణ పత్రం వయస్సుని తెలిపే ప్రధానమైన రుజువు. పాఠశాలల్లో ప్రవేశాలను మొదలుకుని, ఓటరుగా నమోదు కావాలన్నా, పాస్పోర్టు, డ్రైవింగ్ లైసెన్సు, సంక్షేమ పథకాలు పొందడంలో ఇవి కీలకమని అన్నారు. జనన, వివాహ, మరణ ధృవపత్రాల వల్ల న్యాయ సమస్యలు త్వరగా పరిష్కరించుకునే సౌలభ్యం ఉంటుందని అన్నారు. ఇవి పొందే క్రమంలో తప్పుడు సమాచారం అందించినా, తొక్కినా చట్ట పరంగా శిక్షార్హులవుతారని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్లాపస్ చైర్మన్ ఏ. గాయత్రి దేవి జనన, వివాహ, మరణాల నమోదు విషయంలో అశ్రద్ధ చేయరాదని అన్నారు. బాధ్యతగా నిర్ణీత సమయంలో నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ డివిజనల్ పంచాయత్ ఆఫీసర్ వై. అమ్మాజీ, రాజమహేంద్రవరం ఎం.హెచ్.ఓ. డా.ఏ.వినూత్న, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ డి.సుభాష్, రిజిస్ట్రార్లు, సబ్ రిజిస్ట్రార్లు పాల్గొని ప్రసంగించారు. పంచాయితీ అధికారులు, ఇతర శాఖల్లోని అధికారులు, వార్డు వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృతంగా ప్రచారం చేయడానికి యన్. జి. ఓ లని భాగస్వామ్యం చేయాలి

**డాక్టర్. ఆర్. మనోహర రెడ్డి టెక్నికల్ డైరెక్టర్ నాడు నేడు.**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఫిబ్రవరి 7 (ప్రజా పాలన ప్రతినిధి): రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ యన్. టి. ఆర్ జిల్లా అధ్యక్షులు బేతు రామమోహన రావు వెలగపూడి సచివాలయంలో రోడ్లు భవనాల మాజీ చీఫ్ ఇంజినీర్ ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాడు నేడు విభాగంలో టెక్నిక్ డైరెక్టర్ డాక్టర్ రఘుపతి మనోహరరెడ్డి గారిని మర్యాదగా పూర్వకంగా కలిశాము అని వారికి గతనెలలో రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ నిర్వహించిన అంశాల తో కూడిన వివరాల పీడీఫ్ ఫైల్(డిజిటల్) అందజేశాము అని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృతంగా ప్రచారం చేయడానికి యన్. జి. ఓ లని భాగస్వామ్యం చేయాలిసిన అవసరం ఉందని నేను రోడ్లు భవనాల చీఫ్ ఇంజనీర్ గా పనిచేస్తున్న సమయంలో నూతన రాష్ట్రంలో ఒక మహిళ "రోడ్డు భద్రత పై అవగాహనా కార్యక్రమాలు"స్వచ్ఛందముగా నిర్వహిస్తున్న తరుణంలో తానే స్వయంగా రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ కార్యాలయము కు వెళ్లి, వారికి ప్రోత్సాహం ఇవ్వటంలో భాగంగా నే మోర్త్ రీజినల్ అధికారి తో సంయుక్తంగా కాలేజీ విద్యార్థులకి రోడ్డు సేఫ్టీ పై వర్కుషాప్ నిర్వహించాము అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యన్. టి. ఆర్ జిల్లా అధ్యక్షులు బేతు రామమోహనరావు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఒక మహిళ "రోడ్డు ప్రమాదాల నివారణకు స్వచ్ఛంద సంస్థ ను నెలకొలిపి ఆ సంస్థ లో మమ్మల్ని భాగస్వామ్యం చేయడం వల్లనే రాష్ట్ర ప్రభుత్వం నాకు రిపబ్లిక్ డే సందర్భంగా ప్రశంసా పత్రం జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు గారు అందజేశారు అని,ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు సేఫ్టీ యన్. జి ఓ సభ్యులు బేతు రామ మోహన రావు కు ఇచ్చిన ప్రశంసా పత్రం పట్ల మనోహర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు తదనంతరం రోడ్డు భద్రతా సూచనల తో కూడిన రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్, ఇంజినీరింగ్, ఎమర్జెన్సీ, ఎన్ఫోర్స్మెంట్ తోకూడన, హెల్మెట్ సీట్ బెల్టు తో కూడిన, థింక్ రోడ్డు సేఫ్టీ తో కూడిన ప్రచార సామగ్రి ని విడుదల చేశారు ఈ కార్యక్రమంలో రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ రాష్ట్ర సలహా దారు పి. లక్ష్మీ భీమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్. బంగారయ్య పాల్గొన్నారు

## 183 రోజులుగా కొనసాగుతున్న అన్నా క్యాంటీన్



జగ్గయ్యపేట ఫిబ్రవరి 7 ప్రజాపాలన ప్రతినిధి: మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో గత 183 రోజులుగా అన్నా క్యాంటీన్ కొనసాగిస్తూ వ స్తున్నారు తెలుగుదేశం పార్టీ నాయకులు సహకా రం తో అన్నా క్యాంటీన్ ను నడిపిస్తున్నారు అదే క్రమంలో మంగళవారం టిడిపి జాతీయ కోశాధికారి నియోజక వర్గ టిడిపి ఇంచార్జ్ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వి తరణతో అన్న క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చే సినారుఈ అన్నదాన కార్యక్రమాన్ని శ్రీరాం సాయి ప్ర సాద్,మేక వెంకటేశ్వర్లు, గుత్తా సురేష్, కళ్యాణం ము రళి, అట్లూరి వెంకటేశ్వరరావు, పద్మనాభుని కుటుంబరావు గార్ల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో కేళీ నాగేశ్వరరావు, షేక్ మదార్ ,షేక్ షరీఫ్ , షేక్ అక్బర్, కొర్ర కూటి సైదులు, శ్రీనివాసరావు, కర్ల జో జి , నర్రి నరేష్ ,సురా సతీష్,గంజి కొండ,వేట వెంక య్య,సర్వేపల్లి శ్రీను , మరియు స్టాఫ్ నారెడ్ల జై రెడ్డి, మహంకాళీ సుధాకర్, షేక్ నాగులు మీరా, బాల, శేఖ ర్ పాల్గొన్నారు.

## వినుకొండ నియోజకవర్గం ఈపూరు మండలం దుష్మాన్ పేట తాండాలో గ్రామంలో "ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి"కార్యక్రమం



పల్నాడు జిల్లా. వినుకొండ .ఫిబ్రవరి 7 (ప్రజాపాలన ప్రతినిధి):"ఇదేం ఖర్మ – మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా ఈపూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షతన గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు వినుకొండ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి జీ.వి ఆంజనేయులు మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొనిఇంటి ఇంటికి వెళ్ళి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై అభిప్రాయాలు తెలుసుకుని, పార్టీ ఇచ్చిన అభిప్రాయ సేకరణ పత్ర%శీ%లో వివరములు సేకరించి, పార్టీ నిర్దేశించిన ఫోన్ నెంబర్ 9261292612 కి మిస్డ్ కాల్ ఇవ్వమని,రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరిన పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మరియు వినుకొండ మాజీ శాసనసభ్యులు జి.వి.ఆంజనేయులు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై దాడి చేసిన పురోహితుడు అదుపులోకి తీసుకున్న పోలీసులు....



మచిలీపట్నం టౌన్ : ప్రజాపాలన ఫిబ్రవరి 07: మచిలీపట్నం రాజా గోల్డ్ సెంటర్ లో మైనర్ బాలికపై దాడి చేసిన కేసులో నిందితున్ని అరెస్ట్ చేసిన ఆర్ పేట పోలీసులు. దాడి జరిగిన రోజున పోక్సో కేసు నమోదు చేసాం. నాగసాయి టెంపుల్ లో పౌరహిత్యం చేస్తూ నిత్యం సైకిల్ పై మద్యం సేవించి విధుల్లో తిరగటం అలవాటు..ఆ క్రమంలో ఎదురుపడిన సదరు మైనర్ బాలిక ను వెంబడించి సైకిల్ ను ఢీ కొట్టి క్రిందపడిపోగా పైకి లెవదీసే క్రమంలో మైనర్ బాలిక ను తాకాకుడని విధంగా తాకుతూ అసభ్యంగా ప్రవర్తించడం తో బాలిక కేకలు పెట్టింది. సదరు నిందితుడు చిన్న చిన్న దొంగతనాలు చేస్తూ ఉంటాడు. మైనర్ బాలికను పైకి లెవదీసే క్రమంలో నిందితున్ని చేతి గోర్లు గుచ్చుకోవడంతో ఇంజక్షన్ అని మైనర్ బాలిక అపోహపడింది.



# సలార్' షూట్ పై క్రేజీ అప్ డేట్!




నేషనల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం చేస్తున్న భారీ క్రేజ్ ప్రాజెక్ట్స్ లో 'సలార్' కూడా ఒకటి. అయితే, సలార్ సినిమాకి సంబంధించి ఒక ఇంట్రెస్టింగ్ అప్ డేట్ వినిపిస్తోంది. ఈ మార్చిలోనే సలార్ షూటింగ్ మొత్తం పూర్తి చేయాలని ప్రభాస్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. తన అప్ కమింగ్ సినిమాల షూటింగ్స్ ఉండటం చేత.. వచ్చే నెలాఖరులో సలార్ షూటింగ్ పార్ట్‌ను పూర్తి చేయాలని ప్రభాస్ భావిస్తున్నాడు. సలార్ సినిమాకు గానూ దాదాపు 20 రోజుల షూటింగ్ మిగిలి ఉంది.కాగా మార్చి నెలాఖరుకు మొత్తం షూటింగ్ పార్ట్ పూర్తవుతుంది. ఇక ఈ ఏడాది సెప్టెంబర్ 28న సలార్ చిత్రాన్ని విడుదల చేయనున్న సంగతి తెలిసిందే. ఈ పాన్ ఇండియా సినిమా పై అంచనాలు రోజురోజుకు రెట్టింపు అవుతున్నాయి. కాగా ఆ అంచనాలను అందుకోవడానికి మేకర్స్ కూడా భారీగా కసరత్తులు చేస్తున్నారు. హాలీవుడ్ స్థాయిలో ఈ సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్ ను తెరకెక్కిస్తున్నారు. పైగా యాక్షన్ సిక్వెన్స్ కోసం హాలీవుడ్ నుంచి స్టంట్ మాస్టర్ ని తీసుకువచ్చారు. ఇక ఈ సినిమాలో హీరోయిన్ గా శృతి హాసన్ నటిస్తోంది.

# చరణ్ - శంకర్ కొత్త షెడ్యూల్ ఎప్పుడంటే?




క్రేజీ డైరెక్టర్ శంకర్ – మెగా పవర్ స్టార్ 'రామ్ చరణ్ తేజ్' కాంబినేషన్ లో రాబోతున్న పాన్ ఇండియా సినిమా నుంచి ఒక క్రేజీ అప్ డేట్ వినిపిస్తోంది. ఈ సినిమా తర్వాత షెడ్యూల్ ఈ నెల 9వ తేదీ నుంచి స్టార్ట్ కానుంది. 9న నుంచి హైదరాబాద్ లో పాటను చిత్రీకరించేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. హైదరాబాద్ లోని ఓల్డ్ సిటీ లో షూటింగ్ జరగనుందని తెలుస్తోంది. ఈ సినిమా పీరియాడిక్ పొలిటికల్ డ్రామా. ఐతే ఈ సినిమాలో ఓ విప్లవ నాయకుడి పాత్ర ఉందని, ఈ పాత్ర చరణ్ పాత్రకు గురువు పాత్ర అని.. పోరాటం ద్వారానే దేశంలో అవినీతిని తరిమి కొట్టవచ్చు అని నమ్మి, అది ఆచరణలో పెట్టే నాయకుడు పాత్ర అని.. ఈ పాత్ర కోసం కన్నడ హీరో ఉపేంద్ర ను తీసుకునే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు వార్తలు వచ్చాయి.ఈ సినిమా సెకండ్ హాఫ్ లో వచ్చే ఈ స్పెషల్ రోల్ సినిమాకే హైలైట్ గా నిలుస్తోందట. మరి ఈ పాత్ర చేయడానికి ఉపేంద్ర ఒప్పుకుంటాడో లేదో చూడాలి. ఇక ఈ సినిమాలో రామ్ చరణ్ తన కెరీర్ లోనే బెస్ట్ లుక్‌లో కనిపించబోతున్నాడు. వెరీ స్టైలిష్ లుక్ లో విభిన్న శైలితో చరణ్, ఈ సినిమాలోనే ప్రధాన హైలైట్ గా నిలుస్తాడట. పైగా ఈ సినిమాలో చరణ్ ద్విపాత్రాభినయం చేస్తున్నాడు. వీటిలో ఒక పాత్రలో గ్రామీణ యువకుడిగా, మరో పాత్రలో సూపర్ స్టైలిష్ గా కనిపిస్తాడట. చరణ్ లుక్ కోసం బాలీవుడ్ ప్రముఖ హెయిర్ స్టైలిస్ట్ అలీమ్ హకీమ్ పనిచేస్తున్నాడు.

# బాలీవుడ్ ఎంట్రీకి రెడీ అవుతున్న బాబీ



టాలీవుడ్ దర్శకులు ఈ మధ్యకాలంలో బాలీవుడ్ లోకి కూడా అడుగుపెట్టి సినిమాలు చేస్తున్నారు. వారిలో కొంత మంది సక్సెస్ కూడా అవుతున్నారు. ఇప్పటికే అర్జున్ రెడ్డి రీమేక్ తో సందీప్ రెడ్డి వంగా బాలీవుడ్ లోకి అడుగుపెట్టి ఇప్పుడు ఏకంగా రణబీర్ కపూర్ తో యానిమల్ అనే సినిమా చేస్తున్నాడు. ఇక దీని తర్వాత ప్రభాస్ తో పాన్ ఇండియా ప్రాజెక్ట్ ని అతను చేయనున్నాడు.ఇక గౌతమ్ తిన్ననూరి కూడా బాలీవుడ్ లో జెర్సీ రీమేక్ తో అడుగుపెట్టాడు. అయితే అక్కడి ప్రేక్షకులని జెర్సీ రీమేక్ తో అతను మెప్పించాలేకపోయాడు. ఇక శైలేంద్ర కొలను కూడా హిట్ రీమేక్ తో బాలీవుడ్ లోకి వెళ్ళిన అక్కడ సత్తా చాటలేకపోయాడు.గతంలో పూరీ జగన్నాథ్ బాలీవుడ్ లోకి వెళ్లి అమితాబచ్చన్ తో బుడ్డా హోగా తెర బాప్ అనే సినిమా చేసి సూపర్ హిట్ కొట్టాడు. ఇక వివి వినాయక్ ఇప్పుడు చత్రపతి రీమేక్ తో బాలీవుడ్ లో అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి రెడీ అవుతున్నాడు. ఇక పాన్ ఇండియా కథలతో మన దర్శకులు అందరూ కూడా బాలీవుడ్ దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు వాల్తేర్ వీరయ్య సినిమాతో సూపర్ సక్సెస్ అందుకున్న బాబీ బాలీవుడ్ లోకి అడుగుపెట్టడానికి రెడీ అవుతున్నట్లుగా టాక్ వినిపిస్తుంది.మైత్రీ మూవీ మేకర్స్ బాలీవుడ్ స్టార్ హీరోలతో సినిమాలు చేయడానికి ఒప్పందం చేసుకుంటున్నాయి. అయితే దర్శకులుగా వారి ముందు ఉన్న ఫస్ట్ ఛాయస్ తెలుగువాళ్ళే అని తెలుస్తుంది.హరీష్ శంకర్ గోపీచంద్ మలినేని బాబీ లాంటి దర్శకులకి ఛాన్స్ ఇస్తున్నారు. అయితే వీరిలో బాబీ ఇప్పుడు మంచి కథని సిద్ధం చేసి హిందీ ప్రాజెక్ట్ కోసం మైత్రీ నిర్మాతలకి వినిపించినట్లుగా బోగట్టా. ఇక హృతిక్ రోషన్ లేదంటే ఇంకో పవర్ ఫుల్ హీరోతో ఈ మూవీ చేయడానికి బాబీ రెడీ అవుతున్నట్లుగా ఫిల్మ్ నగర్ సర్కిల్ లో వినిపిస్తున్న మాట. అదే జరిగితే తమ మాస్ కాన్సెప్ట్ తో బాబీ బాలీవుడ్ లో కూడా సత్తా చాటే ఛాన్స్ ఉందని అందరూ భావిస్తున్నారు.

# స్పెన్స్ అండ్ థ్రిల్లింగ్ లవ్ స్టోరీగా "అనగనగా కథలా" - డైరెక్టర్ పసలపూడి ఎస్వీ!

దర్శకుడిగా తన తొలి చిత్రం ఏ చోట నువ్వున్నాతో తన ప్రతిభను ఘనంగా నిరూపించుకున్న యువ ప్రతిభాశాలి పసలపూడి ఎస్.వి రెండో చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఉపేంద్ర కంచర్ల హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి అనగనగా కథలా అనే పేరు ఖరారు చేశారు. ఇది ఉపేంద్ర కంచర్ల నటిస్తున్న నాలుగో చిత్రం కావడం విశేషం. కంచర్ల, ఉపేంద్ర బి.ఫార్మసీ చిత్రాలతోపాటు ఐ.ఎఫ్.సి 369 పేరుతో ఏడు భాషల్లో రూపొందుతున్న వెబ్ సీరీస్ చేస్తున్న ఉపేంద్ర నటిస్తున్న అనగనగా కథలా ప్రస్తుతం హైదరాబాద్ శివారులోని సిబిసి స్టూడియోస్ లో చిత్రీకరణ జరుపుకుంటోంది. ఎస్.ఎస్.ఎల్.ఎస్ క్రియేషన్స్ పతాకంపై ప్రొడక్షన్ నంబర్ 4గా తెరకెక్కుతున్న ఈ సస్పెన్స్ థ్రిల్లర్ లో ఉపేంద్ర సరసన శుభశ్రీ, నేహాదేశ్ పాండే హీరోయిన్లుగా నటిస్తున్నారు.దర్శకుడు పసలపూడి ఎస్.వి మాట్లాడుతూ, "తెలుగు సినిమా రంగంలో తనకంటూ తిరుగులేని స్థానం సంపాదించుకోవాలనే వజ్ర సంకల్పం కలిగిన ఉపేంద్ర కంచర్ల హీరోగా అనగనగా కథలా చిత్రం రూపొందించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. సస్పెన్స్ అండ్ థ్రిల్లింగ్ లవ్ స్టోరీగా రూపొందుతున్న ఈ చిత్రం కూడా నాకు మంచి పేరు తెస్తుందనే నమ్మకం ఉంది" అని అన్నారు.ఈ చిత్రానికి పి.ఆర్.ఓ ధీరజ్ – అప్పాజీ, మాటలు కుమార్ పిచ్చుక, సంగీతం తరుణ్ రాణా ప్రతాప్, ఛాయాగ్రహణం విజయ్ కుమార్, లైన్ ప్రొడ్యూసర్ కొల్లా వెంకట్రావు, నిర్మాత కంచర్ల అచ్యుత్ రావు, కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం పసలపూడి ఎస్.వి లుగా వ్యవహరిస్తున్నారు.

# రైటర్ పద్మభూషణ్" టీమ్ స్వీట్ సర్ ప్రైజ్!




యంగ్ అండ్ టాలెంటెడ్ యాక్టర్ సుహాస్ యొక్క తాజా చిత్రం రైటర్ పద్మభూషణ్ గత శుక్రవారం థియేటర్ల లో విడుదల అయ్యింది. ఈ చిత్రం సూపర్ పాజిటివ్ టాక్ ను సొంతం చేసుకోవడం మాత్రమే కాకుండా, బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధిస్తోంది. షణ్ముఖ ప్రశాంత్ దర్శకత్వం వహించిన ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌లో టీనా శిల్పరాజ్ కథానాయికగా నటించింది. ఈరోజు, మేకర్స్ తమ సోషల్ ప్రొఫైల్స్ ద్వారా ఆశ్చర్యకరమైన ప్రకటన చేసారు.కేవలం మహిళల కోసమే తెలుగు రాష్ట్రాల్లో 28 స్పెషల్ షోలు ప్రదర్శించాలని టీమ్ ప్లాన్ చేసింది. ఆశ్చర్యకరమైన అంశం ఏమిటంటే మహిళలు ఉచితంగా సినిమా చూడొచ్చు. తెలుగు రాష్ట్రాల్లోని మహిళలకు ఇది అద్భుతమైన అవకాశం. ఆశిష్ విద్యార్థి, రోహిణి మొల్లేటి, గోపరాజు, గౌరి ప్రియారెడ్డి తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషించారు. ఛాయ్ బిస్కెట్ ఫిల్మ్స్, లహరి ఫిలింస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి.

# శాకుంతలం' విడుదల తేదీ వాయిదా !





సమంత, దేవ్ మోహన్ హీరో హీరోయిన్స్ గా గుణశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ పాన్ ఇండియన్ పౌరాణిక చిత్రం శాకుంతలం. మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందించిన ఈ మూవీలో శకుంతలగా సమంత నటించగా దుష్యంతుడి పాత్రలో దేవ్ మోహన్ నటించారు. కాగా తాజాగా ఈ చిత్రం విడుదల తేదీ వాయిదా పడింది. ఇదే విషయాన్ని ఈరోజు మేకర్స్ ప్రకటించారు. చిత్రబృందం ప్రెస్ నోట్ విడుదల చేస్తూ.. రాబోయే రోజుల్లో కొత్త విడుదల తేదీని ప్రకటిస్తామని నిర్మాతలు ధృవీకరించారు.కాగా ఈ సినిమాలో మోహన్ బాబు దూర్వాసుడిగానూ నటిస్తున్నారు. అల్లు అర్జున్ తనయ అర్హ భరతుడిగా కనిపించబోతోంది. గుణటీమ్ వర్క్స్, దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై సంయుక్తంగా ఈ చిత్రం నిర్మాణం జరుపుకుంటుంది. మణిశర్మ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో సమంత గెటప్ అద్భుతంగా ఉండబోతోందని తెలుస్తోంది. సమంత నటిస్తున్న మొట్టమొదటి పౌరాణిక చిత్రం కావడంతో 'శాకుంతలం'పై భారీ అంచనాలు నెలకొన్నాయి.



# ఎన్టీఆర్ సినిమాకే జాన్వీ కపూర్ ప్రాధాన్యత

స్టార్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో 'యంగ్ టైగర్ ఎన్టీఆర్' హీరోగా రాబోతున్న పాన్ ఇండియా సినిమాలో నటించే హీరోయిన్ ఎవరు అంటూ నెటిజన్లు చర్చ మొదలు పెట్టారు. కాగా బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుంది. ఆమె ఈ ప్రాజెక్ట్‌పై సంతకం చేసింది. అధికారిక ప్రకటన మాత్రమే ఇప్పుడు రావాల్సి ఉంది. తాజా నివేదికల ప్రకారం, జాన్వీ అన్నింటికంటే ఈ ప్రాజెక్ట్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చింది. డేట్స్ కూడా ఈ సినిమాకి ఎక్కువ కేటాయించింది. ఈ చిత్రం జాన్వీకి తొలి పాన్ ఇండియన్ ప్రాజెక్ట్ అవుతుంది. అందుకే ఈ సినిమా కోసం జాన్వీ చాలా ఉత్సాహంగా ఉందట.ఇక ఈ సినిమా కోసం లెంగ్తీ షెడ్యూళ్లు ప్లాన్ చేస్తున్నాడు కొరటాల. కాబట్టి.. ఈ సినిమా షూట్ వేగంగా జరగనుంది. ఇక కథలో అయితే కొంత మైథిలాజికల్ టచ్ కూడా ఉంటుందట.




# మెగాస్టార్ "వాల్తేరు వీరయ్య" డిజిటల్ ప్రీమియర్ కి రెడీ!

మెగాస్టార్ చిరంజీవి యొక్క మెగా బ్లాక్ బస్టర్ చిత్రం వాల్తేరు వీరయ్య ఎట్టకేలకు ఓటిటి అరంగేట్రం చేయడానికి సిద్ధంగా ఉంది. బాబీ కొల్లి దర్శకత్వం వహించిన ఈ బిగ్గీలో శృతి హాసన్ కథానాయికగా నటిస్తోంది. తాజా వార్త ఏమిటంటే, బిగ్గీ హక్కులను పొందిన ఓటిటి దిగ్గజం నెట్‌ఫ్లిక్స్, ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 27, 2023 న తన ప్లాట్‌ఫారమ్‌లో ప్రదర్శించడానికి సిద్ధంగా ఉన్నట్లు అధికారికంగా ప్రకటించింది.ఈ బిగ్గీలో మాస్ మహారాజా రవితేజ పవర్‌ఫుల్ పాత్రలో నటించాడు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌తో తెరకెక్కిన ఈ సినిమాలో ప్రకాష్ రాజ్, బాబీ సింహా తదితరులు కూడా నటిస్తున్నారు. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించిన. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబడుతోంది.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com